జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528



రంగారెడ్డి | ఆదివారం 19 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 289 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# రణరంగం....

బహదూర్‌గూడలో భూస్వాధీనం ఉద్రిక్తం

బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం 650 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాదీన క్రమంలో తీవ్ర ఉద్రిక్తత

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూముల్ని ఇవ్వబోమన్న కొందరు రైతులు

పరిహారం ఇచ్చేదాకా స్వాదీన ప్రక్రియను అంగీకరించబోమన్న మరికొందరు

ఖాళీ చేయించేందుకు వచ్చిన పోలీసులపై రాళ్లు రువ్వి, కారం చల్లిన మహిళా రైతులు

పోలీసులతో వాగ్వాదం క్రమంలో గుండెపోటుతో కుప్పకూలిన ఓ రైతు.. ఆస్పత్రికి తరలింపు









హైదరాబాద్--అమరావతి బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో ఆక్రమణలకు గురైన 650 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనానికి అధికారులు శనివారం చేపట్టిన కసరత్తు రణరంగాన్ని తలపించింది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను ఇవ్వబోమని కొందరు.. తమకు నష్టపరిహారం ఇచ్చేదాకా భూముల స్వాదీనాన్ని అంగీకరించబోమంటూ మరికొందరు రైతులు తేల్చిచెప్పడం.. 9 రోజులుగా దీక్ష చేస్తున్న రైతులను అక్కడి నుంచి తరలించేందుకు వచ్చిన పోలీసులపై మహిళలు రాళ్లు రువ్వి, కళ్లలో కారంపొడి చల్లడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

**బుల్లెట్ రైలుకు భూముల కేటాయింపుతో..**

బహదూర్‌గూడలోని సర్వే నంబర్ 28, 62లలో ఉన్న 650 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఇటీవల బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం కేటాయించింది. అయితే స్థానికంగా ఉన్న కొందరు రైతులు, రియల్టర్లు ఏళ్లుగా ఈ భూముల్లో కబ్జాలో ఉన్నారు. నష్టపరిహారం తేల్చకుండా, తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని వారు తేల్చిచెప్పడంతో శనివారం తెల్లవారుజామున 1,300 మందికిపైగా రెవెన్యూ, హైడ్రా, పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకొని బహుదూర్‌గూడ, లక్ష్మీతండాలను నిర్భందించారు. ఆక్రమణలకు గురైన 650 ఎకరాలను స్వాదీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ చేపట్టారు. ఈ భూముల్లో వెలసిన కొన్ని అక్రమ కట్టడాలను కూల్చేశారు. కొన్ని ఫాంహౌస్‌లలో ఉన్న వారిని ఖాళీ చేయించారు. రైతులను వారు సాగు చేస్తున్న భూముల్లోకి వెళ్లనీయకుండా అన్ని దారులూ మూసేశారు. దీంతో కొందరు మహిళా రైతులు అక్కడికి చేరుకొని పరిహారం తేల్చకుండా ఏళ్లుగా తమ ఆదీనంలో ఉన్న భూములను ఎలా స్వాదీనం చేసుకుంటారని అధికారులను నిలదీశారు. ఇది ప్రభుత్వ భూమి అని అధికారులు స్పష్టం చేసినా వినిపించుకోకుండా ఆర్‌డీఓ శ్రీధర్‌తో వాగ్వాదానికి దిగారు.

## అందెశ్రీ స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అందెశ్రీ నాకు ఒక ఆత్మ బంధువు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ లో గత పాలకుల అహంకార వైఖరిపై అందెశ్రీ గల మెత్తారన్నారు.నిరాశ, నిస్పృహలకు లోనైనప్పుడు అందెశ్రీ నాకు స్ఫూర్తిగా నిలబడేవారిని గుర్తు చేసుకున్నారు.అందెశ్రీ పాటలు తూటాలై, మరపిరంగులై గడీలను బద్దలు కొడతాయన్నారు ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడటానికి అందెశ్రీ నాకు స్ఫూర్తి అని ముఖ్యమంత్రి అన్నారు. ఇటుకపై ఇటుక పేర్చిన తాపీ మేస్త్రి.. అక్షరాలపై అక్షరాలని పేర్చి ఉద్యమ గీతాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు ఆయన పాట మన గుండెల్లో ఒక చైతన్యాన్ని నింపిందన్నారు,ఆయన రాసిన జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతంగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలుస్తుందని ఆనాడు భావించామన్నారు కానీ గత పదేళ్లలో కుట్రలతో ఆయన పాటను వినిపించ కుండా చేశారు, పెన్నులపై మన్ను కప్పితే గనులై మొలకెత్తుతాయని అన్నట్లుగా ఇప్పుడు తెలంగాణ ప్రతీ బడిలో ప్రతీ గడపలో ఆయన పాట వినిపిస్తుందన్నారు

## పరిగి రోడ్ల రూపురేఖలు మార్చనున్న రూ.185 కోట్ల హ్యామ్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం





పరిగి నియోజకవర్గ రవాణా రంగ అభివృద్ధికి కీలకమైన రూ.185 కోట్ల హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రహదారి అభివృద్ధి పనులకు శనివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్ గేట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు ఢ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ ఢ పరిశ్రమల శాఖ మంత్రి, వికారాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) పాల్గొని పనులను ప్రారంభించారు.

## రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గృహనిర్బంధం



రైతుల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా అరెస్టు చేసి కాంచన్ బాగ్ పిఎస్ కు తరలింపు

రైతులకు మద్దతుగా తెలిపేందుకు వెళుతుంటే అరెస్టు చేయడం సమంజసం కాదు

బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

# హైకోర్టు అనుమతి ఉంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారు?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాన్వాయి అడ్డుకున్న పోలీసులు

షాద్ నగర్ నుంచి 400 వాహనాల్లో సంగ్రామం సభకు బయలుదేరిన ఎమ్మెల్సీ

పోలీసులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట





**నందిగామ, జూలై 18(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు వెళ్తున్న తన కాన్వాయిని పోలీసులు అడ్డుకోవడంపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సభ నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ, పోలీసులు తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం నుంచి సుమారు 400 వాహనాలతో భారీ కాన్వాయిగా సభకు బయలుదేరిన నవీన్ రెడ్డి బృందాన్ని ఔటర్ గోల్కొండ సమీపంలో పోలీసులు నిలిపివేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. హైకోర్టు అనుమతి ఉన్న సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో తమను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. పోలీసులు ముఖ్యమంత్రి పేరును ప్రస్తావిస్తూ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గోల్కొండ వద్ద జరిగిన తోపులాటలో పోలీసులను నిలదీసిన నవీన్ రెడ్డి, ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలు సరికావని అన్నారు. తరువాత పోలీసులతో చర్చల అనంతరం తాను సరూర్‌నగర్‌లో జరుగుతున్న యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరినట్లు మీడియాకు తెలిపారు. అయినప్పటికీ కొందరు పోలీసులు తన వాహనాన్ని వెంబడిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేస్తామని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆ హామీల అమలుపై ప్రశ్నించేందుకే బీఆర్ఎస్ ఈ సదస్సును నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు ప్రజాప్రతినిధులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా సంచరించే హక్కును కల్పించిందని గుర్తు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని నవీన్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# “అరెస్టులతో భయపడం..

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది”

బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి హెచ్చరిక

బహుద్దూర్‌గూడ రైతులకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్

నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలింపు..

సంఘీభావం తెలిపిన షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు



**నందిగామ, జూలై 18(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహుద్దూర్‌గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. భూముల సేకరణ కోసం అధికారులు గ్రామానికి చేరుకోగా, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు, సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న బాధిత రైతులు, గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం ఆయనను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు రాజా వరప్రసాద్, రాంబల్ నాయక్, వంకాయల నారాయణ రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్ నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కార్తీక్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన తాను వెనక్కి తగ్గేది లేదన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. “అరెస్టులతో భయపడేది లేదు. రైతులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు. రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం” అని కార్తీక్ రెడ్డి అన్నారు. బహుద్దూర్ గూడ రైతులకు న్యాయమైన పరిహారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇవ్వకుండా బలవంతంగా భూములు సేకరించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# నా అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరు..

జీవో 641 రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది

ప్రాణాలైనా ఇస్తా సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డు రానివ్వను

జేపీ దర్గాలో ఎల్లారం శేఖర్ రెడ్డి అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు



**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాన్ని తన అరెస్టుతో ఆపలేరని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 641ను రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదని సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక కమిటీ సభ్యుడు ఎల్లారం శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, తాను అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడుతున్నానని, తన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. పవిత్రమైన జేపీ దర్గా బచావో -- డంపింగ్ యార్డ్ హటావో కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో దర్గా ప్రాంగణంలోనే తనను నిర్బంధించి అరెస్టు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ సమస్య ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి జీవో 641ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. “నా ప్రాణం అర్పించాల్సి వచ్చినా సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డు రానివ్వను. జీవో 641 రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం” అని శేఖర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజల గోడును పట్టించుకోవడం లేదని విమర్శించిన ఆయన, ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమం మరింత విస్తృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. 8అ7బఅ7ంబటొ--ళి

## రైతుల అక్రమ అరెస్టులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరసన..

నందిగామ పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆందోళన




**నందిగామ, జూలై 18(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా నందిగామ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. రైతుల తరఫున పోరాటం చేస్తున్న రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని, అలాగే భూముల సమస్యపై ఆందోళన చేస్తున్న రైతులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. రైతుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అణచివేయాలని ప్రయత్నించడం సరైన విధానం కాదని అన్నారు. రైతులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మానవత్వమే ప్రాణంగా హోప్ ఫౌండేషన్ సేవలు

కొండ విజయ్ కుమార్ కు అభినందనల జల్లు...





**శేరిలింగంపల్లి,జూలై 18 (ప్రజాజ్యోతి):** చందానగర్ సమాజం పట్ల బాధ్యతతో, మానవతా దృక్పథంతో హోప్ ఫౌండేషన్ నిర్వహి స్తున్న సేవా కార్యక్రమాలు భేష్ అని పలువురు కొనియాడారు. చందానగర్ పరిధిలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం 193వ వారం అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి తిర్యం కలగకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే పరమావధిగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నా అని తెలిపారు. సంస్థ చేస్తున్న నిరంతర కృషిని గుర్తించిన స్థానికులు మరియు అభిమానులు, చైర్మన్ విజయ్ కుమార్ తో పాటు ఫౌండేషన్ సభ్యులందరినీ ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. అన్నదానంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడమే లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు. ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ అన్నదానానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు విచ్చేసి భోజనం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు,సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చల్లో కలెక్టరేట్

జీవో నెంబర్ 641ను వెంటనే రద్దు చేయాలి

ముందస్తు అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరు

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి



**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** జీవో నెంబర్ 641ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చల్లో కలెక్టరేట్ వినతి పత్రం కార్యక్రమానికి పిలుపునిచ్చారు. శనివారం ఉదయమే ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి ఉద్యమాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు దర్శించుకునే హజ్రత్ జహంగీర్ పీర్ బాబా దర్గా,అనంత పద్మనాభ స్వామి,లింగ బసవేశ్వర స్వామి సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాధాన్యం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తనిఖీ



**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):** పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను శనివారం ఎంఈవో ఎం. అంజయ్య, ఎంపీడీఓ హరిప్రియారెడ్డి కలిసి సందర్శించి మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు, ఏజెన్సీ నిర్దేశించిన ఎండీఎం మెనూను అనుసరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా మాంట్ ఫోర్ట్ లిట్ ఫెస్ట్ 2026 కార్యక్రమం

**ఉప్పల్,జూలై18,(ప్రజాజ్యోతి):** ప్రముఖ విద్యా సంస్థ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మాంట్ ఫోర్ట్ లిట్ ఫెస్ట్ 2026 ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవం గా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, సాహిత్యాభివృద్ధిని పెంపొందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సిఎస్ఐఆర్ ,ఎన్జీఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్. కె. రామమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథి గురించి స్వాగత పరిచయం చేశారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుస్తక పఠనం సాహిత్య కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో నగరంలోని పలు ప్రతిష్టాత్మక పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చర్చ,వక్తృత్వం,ఉపన్యాసం, ప్రకటన పత్రం తయారీ ఏకపాత్రాభినయం, వ్యాసరచన వంటి అనేక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. అనంతరం ముగింపు వేడుకలో భాగంగా ఉస్మానియా మెడికల్ కాలేజ్ న్యూరో సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. ప్రతాప్ కుమార్ ముఖ్య



అతిథిగా పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ వారిని అభినందించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు ఇటువంటి సాహిత్య ఉత్సవాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, విద్యార్థులు ఎప్పుడు నమ్మకాన్ని కోల్పోవద్దని, వారి ఆలోచనలను, కలలను ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఫైనాన్షియల్ అడ్మినిస్ట్రేటర్ రెవరెండ్ బ్రదర్ ఎం. ఏ జార్జ్



ప్రత్యేక ఆహ్వానితులుగా అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ అంతోని పోలిశెట్టి పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపులో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులకు "ఓవరాల్ ఛాంపియన్షిప్ " అవార్డును అందజేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం తో ఈ సాహిత్య ఉత్సవం విజయవంతంగా ముగిసింది.

# కొత్తూరు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్

## హాజరైన మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి

**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి నూతనంగా ఎంపికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి మాట్లాడుతూ..నాయకత్వం అనేది హోదా కాదని, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు



తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తిస్తూ పాఠశాలకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలు, విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కె. పార్వతి మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి



పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ కె. నిఖిల, ప్రైమరీ అడ్మిన్ దీపా కుమారి మాట్లాడుతూ నాయకత్వం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.


# హిందువుల ఐక్యతే సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన పునాది

## ఆలయాల సందర్శనతో సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి: అహోబిల రామానుజ జీయర్ స్వామి

**బోయిన్ పల్లి, జూలై 18.(ప్రజా జ్యోతి):** హిందువుల ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ, భావితరాలకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, మానవ విలువలను చేరవేయాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆలయాల సందర్శన చేపడుతున్నట్లు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ముఖ్య శిష్యుడు శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అహోబిల రామానుజ జీయర్ స్వామి తన బృందంతో కలిసి సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,



భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుడు మురారి తదితరులు స్వామిజీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామిజీ, ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. హిందూ సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాలకు రావాలని, చిన్నప్పటి నుంచే పిల్లల్లో భక్తి భావాన్ని పెంపొందించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు, మానవ విలువలు, సామాజిక ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని స్వామిజీ పేర్కొన్నారు. హిందువుల ఐక్యత కోసం ఆలయాల సందర్శన సనాతన ధర్మ పరిరక్షణకు, సమాజంలో పరస్పర



సహకారాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఆలయాల పరిరక్షణ, దైవక్షేత్రాల అభివృద్ధికి ప్రతి హిందువు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చిన ఆయన, చిన్న జీయర్ స్వామి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక, భక్తి, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. స్వామిజీ ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జగన్నాథం, సుమంత్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, సాంబశివరావు, ఆలయ అర్చకులు పవన్, శ్రీధర్, దీపక్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దర్జీ బస్తీలో నూతన పవర్ బోర్‌వెల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన

## కాకగూడ ప్రజల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**బోయిన్ పల్లి, జూలై 18.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని కాకగూడ దర్జీ బస్తీ ప్రజల సుదీర్ఘకాల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం నూతన పవర్ బోర్‌వెల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో మౌలిక వసతుల అభివృద్ధి, ముఖ్యంగా రక్షిత మంచినీటి సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని



తెలిపారు. దర్జీ బస్తీ ప్రజలు చాలా కాలంగా తాగునీటి కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వెంటనే పవర్ బోర్‌వెల్‌ను మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, బస్తీ మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు ఉచిత వైద్య సేవలు.. బిఆర్ఆర్ ఫౌండేషన్

**ఇబ్రహీంపట్నం జూలై 18 ప్రజా జ్యోతి:** ఇబ్రహీంపట్నంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి తెలిపారు. డాక్టర్ చలమల వినయ్ కుమార్ రెడ్డి సారాద్యంలో సాయి కీర్తన్ రెడ్డి లెగసి ట్రస్ట్




నిర్వహణలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాధురం కంటి ఆసుపత్రి, పయనీర్ ఆస్పత్రి, రషికేర్ ఆసుపత్రిల సహకారంతో నిర్వహించిన శిబిరంలో రోగులకు ఉచితంగా పరీక్షించి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం భారత్ గార్డెన్లో, యాచారం గ్రామంలో ఏర్పాటుచేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరంలో పేద ప్రజలకు ఉచితంగా బిపి షుగర్, కంటి పరీక్షలు ఆర్థోపెటిక్ న్యూరాలజిస్ట్ సమస్యలు ఆయా సంబంధిత వైద్యులు పరీక్షించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలు పంపిణీ, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో ట్రాఫిక్ అవగాహన

## 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై పోలీసుల సూచనలు

**బోయిన్ పల్లి,జూలై18.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, ట్రాఫిక్–X డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విద్యాలయం,




తిరుమలగిరిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వల్ల కలిగే ప్రమాదాలపై అధికారులు అవగాహన కల్పించారు. అలాగే హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లేన్ క్రమశిక్షణను అనుసరించడం, జీబ్రా క్రాసింగ్‌ల వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, చట్టబద్ధమైన వయస్సు పూర్తి చేసి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఐ.వి. రమణయ్య, సబ్–ఇన్‌స్పెక్టర్లు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, రోడ్డు భద్రతా నియమాలను తాము పాటించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం నుంచి విశేష స్పందన లభించింది.

# కొత్తూరులో యువ సంగ్రామ సదస్సుకు తరలిన గులాబీ శ్రేణులు

వై జంక్షన్ లో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన బిఆర్ఎస్ శ్రేణులు
ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చురకలు
బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కదాల శ్రీశైలం




**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు తగిన బుద్ధి చెబుతామని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కదల శ్రీశైలం హెచ్చరించారు. శనివారం హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువ సంగ్రామ సదస్సుకు టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కదల శ్రీశైలం ఆధ్వర్యంలో కొత్తూరు లో తెలుగు తల్లి విగ్రహానికి గులాబీ శ్రేణులు



పూలమాలలు వేసి వెళ్లారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు కదాల శ్రీశైలం మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా యువతకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఉద్యోగాలు, ఉపాధి వనరులు చూపకుండా తెలంగాణ యువతను మోసం చేసిందని మండిపడ్డారు. హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వ నిలదీస్తూనే ఉంటామని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మరో మారు కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ళ యాదగిరి, మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి దామోదర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,బి రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ గూడలో ఉద్రిక్తత

బుల్లెట్ ట్రైన్ హబ్ కొరకు ప్రభుత్వ భూమి స్వాధీనానికి రంగంలోకి దిగిన అధికారులు

భారీ పోలీసు బందోబస్తు మధ్య కంచె ఏర్పాటు చేస్తున్న హైడ్రా

అధికారులు, రైతుల మధ్య వాగ్వివాదం తోపులాట

ఆందోళన చేస్తున్న రైతులను అదుపులోకి తీసుకున్నందుకు ప్రయత్నించిన పోలీసులు

పోలీసులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, పోలీసుల వాహనాలను అడ్డుకున్న రైతులు

బహదూర్ గూడలో ఉన్న 650 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుంటాం

ప్రభుత్వం ద్వారా ఎకరానికి 500 గజాల నష్ట పరిహారం

--రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్









**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ మండలం బహదూర్ గూడ లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహుదూర్గుడా గ్రామంలో ఉన్న 650 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ హబ్, బస్ టర్మినల్, మెట్రో స్టేషన్ ఏర్పాటుకు భూమిని కేటాయించింది. దీనికి సంబంధించిన 650 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిసిన వెంటనే గత ఆరు రోజులుగా బహదూర్ గూడ గ్రామానికి చెందిన రైతులు నిరాహార దీక్షలు చేపట్టిన విషయం అందరికి తెలిసిందే. శనివారం తెల్లవారుజాము నుంచి వందలాదిమంది భారీ పోలీసు, హైడ్రా బృందం బందోబస్తు మధ్య ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు బహదూర్ గూడ గ్రామానికి చేరుకుంది. దీనితో ధర్నా చేస్తున్న స్థలానికి భారీ ఎత్తున పోలీసులు చేరుకొని రైతులను ఎక్కడ కదలకుండా అడ్డుకున్నారు. మిగిలిన బృందాలు ప్రభుత్వ భూమి చుట్టూ హైదరాబాద్ పెన్షన్ ఏర్పాటు చేస్తుందని తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి పోలీసులకు ప్రభుత్వానికి మధ్య వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ప్రాణాలైనా పోయిన పరవాలేదు కానీ భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా లేమన్నారు తమకు న్యాయం చేయాలని ఆందోళన దిగారు. ఆందోళన విరమించాలని శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలపడంతో తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించే లేదని చెప్పడంతో ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు రాజేంద్రనగర్ ఆర్డిఓ శ్రీధర్ చేరుకొని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బహదూర్గుడ గ్రామంలో 650 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని దానిని మాత్రమే స్వాధీనం చేసుకుంటామన్నారు. రైతులకు ప్రభుత్వం ఎకరాకు 500 గజాల స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతులందరూ సహకరించాలని కోరారు. దీనికి ఒప్పుకొని రైతులు హైడ్రా వేస్తున్న పెన్షన్ను,పోలీసుల వాహనాలను అడ్డుకున్నారు. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని పెన్షన్ పనిని కొనసాగించారు. అయినా రైతుల తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని కూర్చున్నారు. చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డిలు బహదూర్ గూడ హోదాకు చేరుకొని బందోబస్తును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహసిల్దార్ అమరలింగం గౌడ్, రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు, గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, హైడ్రాధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జెపి దర్గా వద్ద ఉద్రిక్తత:

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎగసిపడిన ప్రజా ఉద్యమం



**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్ పరిసర ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు చేపట్టిన నిరసన శనివారం తీవ్ర రూపం దాల్చింది. డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని నిరసిస్తూ వందలాది మంది ప్రజలు, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున జేపీ దర్గా వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. డంపింగ్ యర్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో దర్గా ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది.డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, పవిత్రమైన దర్గా పరిసరాలు కలుషితమై తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## చిన్నారి ఆర్య తొలి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ -- చిన్నారికి ఆశీస్సులు



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, ప్రజా ఖాతాల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ చిన్నారి ఆర్య తొలి జన్మదిన వేడుకలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మనవరాలు, ఎన్నారై కుమారుడు సందీప్, కోడలు వినూత్న దంపతుల ముద్దుల కుమార్తె చిరంజీవి ఆర్య మొదటి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చిన్నారి ఆర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదిస్తూ, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ఎల్లప్పుడూ చిరునవ్వుతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఆర్యకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో మాజీ కార్పొరేటర్ రోజా రంగారావు, భాస్కరరావు, సతీష్ రావు, కాంగ్రెస్ నాయకులు ఎన్. చంద్రకాంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జై శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆర్. రామచంద్రరావు, డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి, జి. నర్సింగరావు, జి. ప్రసాద్, ఆర్. కార్తీక్ రావు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, పురుషోత్తం, కిషోర్తో పాటు కాలనీవాసులు, బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి ఆర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, తమ కుటుంబ ఆనందాన్ని పంచుకునేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, కాలనీవాసులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తమ మనవరాలు ఆర్యపై అందరూ చూపించిన ప్రేమ, అభిమానాన్ని జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ వేడుక ఆత్మీయత, ఆనందోత్సాహాల నడుమ వైభవంగా సాగగా, చిన్నారి ఆర్యకు అందరూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తు సుఖసంతోషాలతో, విజయాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు -- ప్రతి ఓటరికి సరైన నమోదు

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది


టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్




**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** "ప్రతి అర్హుడికి ఓటు హక్కు -- ప్రతి ఓటరికి సరైన నమోదు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో శశిధర్ పట్వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది అని అన్నారు. ఓటరు జాబితా కచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను మరింత బలోపేతం చేయడంలో ఎస్ఐఆర్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు మాత్రమే కాకుండా ప్రతి అర్హత కలిగిన పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు, కొత్త నమోదు, చిరునామా మార్పులు వంటి వివరాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. "సరైన ఓటరు జాబితా రూపొందడం అంటే ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా భావించి తమ వంతు సహకారం అందించాలి" అని ఆయన పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారు, పరిసర ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ్ రెడ్డి, నాయకులు యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, అభిషేక్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు, దార్గుపల్లి ప్రభాకర్, కమ్మినేని వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, టీం పట్వారి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# "అప్పుడు బీఆర్ఎస్... ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను దోచుకుంటోంది"

మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శలు





**బోయినపల్లి, జులై 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయాలు అవినీతికి కేంద్రాలుగా మారాయని విమర్శించారు.మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశం శనివారం బోయినపల్లిలోని పప్పు పటేల్ గార్డెన్స్లో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంచందర్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు, ప్రజా సంక్షేమం వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై మాట్లాడుతూ, నకిలీ, అక్రమ ఓట్ల తొలగింపే లక్ష్యమని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేదని అన్నారు.ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించిన వారే ఇప్పుడు గడువు పొడిగించాలని కోరుతున్నారని వ్యాఖ్యానించారు.కార్యకర్తలు ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కొమురయ్య, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్, సుభాష్ రెడ్డి, బీజేపీ నాయకులు మాణిక్ రెడ్డితో పాటు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ యువ సంగ్రామ సభకు భారీ ఎత్తున బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రేవంత్ రెడ్డి ని గెలిపించింది మేమే ఓడగొట్టేది మేమే

తెలంగాణ నిరుద్యోగ యువత




**ఉప్పల్,జూలై18,(ప్రజాజ్యోతి)** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు బండారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు తెలంగాణ యువ సంగ్రామ సభకు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో 250 మంది నిరుద్యోగుల విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున సరూర్నగర్ లోని సభకు బయలుదేరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ యువతను పూర్తిగా మోసం చేశారని వారిని నట్టేట ముంచారని, అబద్ధపు హామీలతో డిక్లరేషన్ల పేరుతో, జాబ్ క్యాలెండర్ లో వంకతో విద్యార్థులను మరియు నిరుద్యోగులను అన్ని రకాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నయవంచన చేసిందని దానికి యావత్ తెలంగాణ ప్రజలకు తెలవడానికి కె టీ అర్ సరూర్నగర్ స్టేడియంలో తలపెట్టిన యువ సంగ్రామ సభలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగ యువతను విద్యార్థుల తో పెద్ద ఎత్తున సభకు బయలుదేరుతున్నామని అన్నారు.

# ఆల్విన్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుల చొరవ

**ఎల్లమ్మబండ వాటర్ ట్యాంక్ వద్ద పైప్‌లైన్ వాల్వ్ మరమ్మతుల పనులను పరిశీలించిన జిల్లా గణేష్**

**రెండు, మూడు రోజుల్లో నీటి సరఫరా సాధారణ స్థితికి వస్తుందని హామీ**



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ పరిధిలో గత వారం రోజులుగా తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నీటి మోటార్లు దెబ్బతినడంతో గ్రావిటీ విధానంలో నీటిని పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొనగా, స్థానిక ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎల్లమ్మబండ వాటర్ ట్యాంక్‌కు నీటి సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌లోని వాల్వ్ మరమ్మతుల పనులు చేపట్టడంతో ట్యాంక్‌కు నీటి నిల్వ పూర్తిగా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ నేత ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ తో కలిసి ఎల్లమ్మబండ వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని మరమ్మతుల పనులను పరిశీలించారు. వాల్వ్ మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి నీటి సరఫరా పునరుద్ధరించేలా అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ, గత వారం రోజులుగా రెండు నీటి మోటార్లు కాలిపోవడంతో నీటి విడుదలలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో కాలిపోయిన రెండు మోటార్లకు మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రెండు నుంచి మూడు రోజుల్లో మోటార్ల మరమ్మతులు పూర్తవుతాయని, అనంతరం తాగునీటి పంపిణీ యథావిధిగా ప్రారంభమై సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు కొంత సహనం పాటించాలని కోరుతూ, నీటి సమస్యను పూర్తిగా అధిగమించేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానికులు కూడా నీటి సమస్యపై కాంగ్రెస్ నాయకులు, అధికారుల తక్షణ స్పందనను అభినందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండలం లో తడి--పొడి (ఏ డబ్ల్యూ డి ) వరి సాగు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం





**దౌల్తాబాద్,జులై 18(ప్రజాజ్యోతి):**దౌల్తాబాద్ మండలం లోని చల్లాపూర్ గ్రామం లో సంస్థ, ఔూఊూచీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, అరక రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఖీూ) సహకారంతో తడి--పొడి (ూశ్రీవతీఅఋవ ఔవీఅఅస్త్ర ఖఅఎ ఐతీఎఅఅస్త్ర--ూఔణ) వరి సాగు పైలట్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్టేక్‌హోల్డర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎవతీఖ్తీఖుని సంస్థ ప్రతినిధి వైభవ్ మాట్లాడుతూ, దౌల్తాబాద్, దోమ మండలాల్లో నాలుగు క్లస్టర్ల పరిధిలో సుమారు 300 ఎకరాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఔూఊూచీ ప్రతినిధి రామచంద్రుడు మాట్లాడుతూ, ూఔణ పద్ధతితో నీటి పొదుపు, అధిక దిగుబడితో పాటు మీథేన్ వాయువు ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.

ఔూఊూచీ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రత్యేక ూఎజ పైపు ద్వారా నేలలో తేమ స్థాయిని గుర్తించి అవసరమైన సమయంలోనే నీటిని అందించే విధానాన్ని వివరించారు. ఈ పద్ధతిని అమలు చేసే రైతులకు కార్బన్ క్రెడిట్ పథకం కింద ఎకరానికి రూ.400 ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి (వీూూ) శ్రీమతి తులసి మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాల వ్యవధి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. చల్లాపూర్ సర్పంచ్ రోజా రమేశ్ మాట్లాడుతూ, ూఔణ కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరిగి మంచి దిగుబడి రావాలని ఆకాంక్షించారు. తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్పతో పాటు రైతులు ఫకీరప్ప, విజయ్‌కుమార్, వెంకట్రాములు, శరణప్ప హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఔూఊూచీ ప్రోగ్రాం ఆఫీసర్ ఉప్పలపాటి అనిల్, సుస్మిత, ప్రేమ్, ప్రోగ్రాం అసోసియేట్ సోండే గోపాల్, మండల రైతు సంఘం జజుూ బుగ్గప్ప, అరక ఖీూ జజుూ బి. సత్యం, లైవ్‌స్టాక్ ప్రోగ్రాం అసోసియేట్ సి. నర్సిములు, వ్యవసాయ శాఖ అధికారులు (ూజుూలు), వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి ఘనంగా గిరి ప్రదక్షిణ

**సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భక్తుల ప్రార్థనలు**

**శ్రీరామ నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం.. భక్తిశ్రద్ధలతో సాగిన పాదయాత్ర**







**యాలాల , జూలై 18: ప్రజా జ్యోతి** యాలాల మండలంలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘువేందర్ రావు ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధల నడుమ గిరి ప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు వదిరాజ్ వేదమంత్రోచ్చారణల మధ్య ప్రారంభించగా, "జై శ్రీరామ్", "శ్రీరామ జయరామ జయ జయ రామ" నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. వేకువజామున దేవస్థానం నుంచి బయలుదేరిన పాదయాత్రలో భజన మండలి సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ అక్కంపల్లి, చెన్నారం, దౌలాపూర్, తిమ్మాయిపల్లి, బండమీదిపల్లి గ్రామాల మీదుగా భక్తిశ్రద్ధలతో కొనసాగింది. మార్గమధ్యంలోని ప్రతి గ్రామంలో భక్తులకు ఘన స్వాగతం లభించింది. ఆయా గ్రామాల శ్రీరామ, ఆంజనేయస్వామి దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.వివిధ గ్రామాల సర్పంచులు,గ్రామ పెద్దలు భక్తులను సాదరంగా ఆహ్వానిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించి యువతలో భక్తి భావాన్ని పెంపొందించాలని సూచించారు.చెన్నారం గేటు వద్ద చెన్నారం అనిల్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అనంతరం దౌలాపూర్‌లోని శుభం పత్తి మిల్లు యాజమాన్యం దౌలాపూర్ సర్పంచ్ విజయనిర్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్లు, ఫలహారాలు పంపిణీ చేసి భక్తులకు సేవలందించారు.గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని,ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని శ్రీ సీతారామచంద్రస్వామిని ప్రార్థించారు.ప్రదక్షిణ అనంతరం దేవాలయ ప్రాంగణంలో అక్కంపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాములు ఫైనాన్స్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం,తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, గ్రామ పెద్దలు, సర్పంచులు,మహిళలు,యువకులు, చిన్నారులు,భజన మండలి సభ్యులు విశేషంగా పాల్గొని గిరి ప్రదక్షిణను విజయవంతం చేశారు.భక్తి, ఆధ్యాత్మికత,సామాజిక సేవల సమ్మేళనంగా సాగిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందింది. శ్రీరామ నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు అక్కంపల్లి సర్పంచ్ ర్యాలపేట్ లక్ష్మిరాములు,చెన్నారం సర్పంచ్ నవీన పవన్ రెడ్డి,దౌలాపూర్ సర్పంచ్ విజయనిర్మల శ్రీనివాస్ తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి బండమీదిపల్లి సర్పంచ్ నరేష్ చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్,మాజీ సోసైటీ వైస్ చేర్మెన్ వడ్డే రాములు మాజీ మాజీ ఎంపీటీసీ చరణ్,భూపాల్ అయ్యగాలా భీమయ్య అక్కంపల్లి భజన మండలి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పీవీ రమణ తండ్రి వెంకయ్య మృతికి బండి రమేష్ ప్రగాఢ సంతాపం



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** కేపీహెచ్‌బీ 3వ రోడ్డులోని శివాలయం చైర్మన్ పీవీ రమణ తండ్రి వెంకయ్య స్వర్గస్తులైనట్లు తెలిసి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ వారి స్వగృహానికి వెళ్లి వెంకయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని బండి రమేష్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దినేష్, రాజేష్, అరవింద్, గోపాల్, గంధం రాజు, రంగమోహన్, పనీంద్ర, శ్రీనివాస్ బాబు, ఎల్లేష్ యాదవ్, నరసింహ, శ్రీకాంత్ పటేల్, రవి, రజిత, సుజాత, వాణి తదితరులు పాల్గొని వెంకయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆర్.ఆర్. విద్యా భవన్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** ఆర్.ఆర్. విద్యా భవన్ హైస్కూల్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరింత వైద్య చికిత్స అవసరమైన వారికి మల్లారెడ్డి హాస్పిటల్‌లో రాయితీ ధరలతో చికిత్స పొందేందుకు ప్రత్యేక రిఫరల్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి. సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాయ రాజయ్య, దేవేందర్ రెడ్డి, ఎల్లా రెడ్డి తదితరులు సందర్శించి, సమాజ సేవా దృక్పథంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్.ఆర్. విద్యా భవన్ హైస్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే విద్యా, ఆరోగ్య, సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపింది. కార్యక్రమ విజయానికి సహకరించిన మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువతే తెలంగాణ భవిష్యత్తుకు బలమైన శక్తి

**కేటీఆర్ యువ సంగ్రామ సదస్సులో పాల్గొన్న బోయిన్‌పల్లి యువనాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్**



బోయిన్ పల్లి,జూలై 18.(ప్రజా జ్యోతి): సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ సంగ్రామ సదస్సులో బోయిన్‌పల్లి యువనాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ తన అనుచర యువతతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్దం మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం కోసం యువశక్తి ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతి యువకుడు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ యువతకు ఇచ్చిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సామాజిక, రాజకీయ అంశాలపై చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డు బాయ్, ముద్దం సాయిబాబా యాదవ్, చందు యాదవ్, మట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, లోకేష్ యాదవ్, శ్యాంసుందర్, మోహన్, ఇస్మాయిల్, రాజేష్, స్వామి, పరమేష్, షకీల్, ఉదయ్ మేక, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.విద్యాభవన్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని ఆర్.ఆర్.విద్యాభవన్ పాఠశాల లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, పాఠశాల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు, స్థానికులకు పలు చికిత్సలు ఉచితంగా నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. అనంతరం చికిత్సలు పొందిన విద్యార్థుల కు, స్థానికులకు చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముత్యం వెంకటరెడ్డి, బి. ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు, డి.తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సోమవారం డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి

డీసీపీ శిరీష రాఘవేందర్



**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ 641 జీవోకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళన విరమించాలని డీసీపీ శిరీష రాఘవేందర్ కోరారు. సోమవారం రోజు కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చేందుకు అధికారులు అంగీకరించారని చెప్పారు.సోమవారం ముఖ్య నాయకులు వెళ్లి కలెక్టర్ ను కలిసి తమ బాధను వెలిబుచ్చుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.

# పటాన్‌చెరు--కూకట్‌పల్లి కోర్టు మధ్య రెండో బస్సు సర్వీస్ ప్రారంభం



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సౌకర్యార్థం పటాన్‌చెరు నుంచి కూకట్‌పల్లి కోర్టు వరకు రెండో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు బార్ అసోసియేషన్ ప్రకటించింది. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు పటాన్‌చెరు నుంచి బయలుదేరే బస్సు ఆర్‌సీ పురం, బీరంగూడ ఆర్చ్, అశోక్‌నగర్, భెల్ జంక్షన్, చందానగర్, గంగారం, మదీనాగూడ, ఆల్విన్ ఎక్స్ రోడ్స్, మియాపూర్, హైదర్‌నగర్, జేఎన్‌టీయూ, లులు మాల్, నెక్సస్ మాల్, మలేషియన్ టౌన్‌షిప్, 9వ ఫేజ్ మీదుగా ప్రయాణించి ఉదయం 10:15 గంటలకు కూకట్‌పల్లి కోర్టుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 5:15 గంటలకు కూకట్‌పల్లి కోర్టు నుంచి బయలుదేరి అదే మార్గంలో ప్రయాణించి సాయంత్రం 6:15 గంటలకు పటాన్‌చెరు చేరుకుంటుంది. ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందరూ సద్వినియోగం చేసుకుని బస్సు సేవ విజయవంతంగా కొనసాగేందుకు సహకరించాలని బార్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడానికి సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బార్ కౌన్సిల్ సభ్యుడు అశోక్ గౌడ్, గౌరవ న్యాయాధికారి టీజీఎస్ఆర్టీసీ అధికారులకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి. పి, ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ గౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,జూలై18,(ప్రజా జ్యోతి):** చర్లపల్లి డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -- సర్ ) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సర్ ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అవసరమైన సేవలను గడువులోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్మశాన వాటికకు రెండెకరాల భూమి మంజూరు

ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
సొసైటీ వైస్ చైర్మన్
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**బషీరాబాద్ జులై 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని బీసీ ఎస్సీ సామాజిక వర్గాలకు స్మశాన వాటిక లేక చాలాకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారు. నేపథ్యంలో ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని శనివారం తాండూర్ అభివృద్ధి శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రుల సమావేశం అనంతరం ఎమ్మెల్యేకు వివరించగా వారు వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బీసీల ఎస్సీల మైనార్టీల వారికి స్మశాన వాటిక కోసం రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. బీసీ ఎస్సీ, మైనార్టీ,చిరకాల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్మశాన వాటిక ఏర్పాటు ద్వారా మండల కేంద్రంలోని బీసీ కుటుంబాలకు ఎంతో ఉపాసమానం కలుగుతుందని ఈ భూమిలో అవసరమైన మౌలిక వసతులు త్వరగా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎంపి నరసింహులు, బన్సీలాల్, రాజు

# సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్



**కొడంగల్ జులై 18 ప్రజా జ్యోతి న్యూస్ :** సొంత వార్డులో అభివృద్ధి పనులు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా శనివారం తన సొంత వార్డు 4 గుండ్లకుంట లో నూతన సీసీ రోడ్డు వేయడం కోసం భూమి పూజ నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ కొడంగల్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకురావడమే తన ధ్యేయ మని తెలిపారు. అనంతరం గుండ్లకుంట వార్డు ప్రజలు తమ వార్డు మెంబర్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తాకు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ రమేష్ బాబు గుండ్లకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వి చంద్రప్ప , మొగులప్ప , జి చందు , తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ ఓటు--- మీ హక్కు



**కోడంగల్ జులై 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) సర్ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదని సర్ కోడంగల్ అసెంబ్లీ కన్వీనర్ మాణిక్యం మల్లేష్ యాదవ్ తెలుపుతూ ఈ ప్రక్రియ ద్వారా ప్రతి ఓటరు వివరాలు సరిచేయబడతాయి మరియు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుంది. అయితే, ఇంకా చాలా మంది తమకు ఇవ్వబడిన ూ×= ఫారాలను అందుకోలేదు లేదా తిరిగి సమర్పించలేదు అనే విషయం గమనించబడింది. కాబట్టి మీకు ఇంకా ూ×= ఫారం అందకపోతే, వెంటనే మీ బి ఎల్ ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) ను సంప్రదించలని ఇప్పటికే ఫారం తీసుకున్న వారు దానిని పూర్తి చేసి త్వరగా సమర్పించండి మీ కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలు కూడా ఈ ప్రక్రియలో పాల్గొనేలా చైతన్యం కల్పించండి ఈ కార్యక్రమం ద్వారా తప్పులు సరిచేసి, డూప్లికేట్ పేర్లు తొలగించి, కొత్త ఓటర్లను చేర్చడం జరుగుతుంది.

**మీ ఓటు -- మీ హక్కు**

దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అందరూ సహకరించి సర్ ఫారాలను సమయానికి పూర్తి చేయగలరని కోరారు .

# సరూర్ నగర్ వేదికగా కాంగ్రెస్ వంచనను ఎండగట్టిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు



**ఉప్పల్,జూలై18,(ప్రజాజ్యోతి):** యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకద్రోహానికి పాల్పడిందని ఆరోపిస్తూ కేటీఆర్ ముఖ్య అతిథిగా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. యువత సమస్యలు, నిరుద్యోగుల ఆవేదనలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకత్వం గళం విప్పగా, పెద్ద సంఖ్యలో యువత, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ యూత్ డిక్లరేషన్ ను ఎండగట్టాలి

మూసాపేట్ డివిజన్ నుండి యువ సంగ్రామం సభకు భారీగా తరలిన యువత



**కూకట్ పల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ యూత్ డిక్లరేషన్ ను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామం సభకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో యువత భారీగా తరలి వెళ్లారు. అనంతరం మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుంది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తూము మనోజ్, అక్షయ్, రాజేష్, గిరీష్, గణపతి, ఉప్పు సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ నిర్మాణాన్ని వెంటనే నిలిపియాలి

ప్రకాష్ నగర్ కాలనీ వాసులు
శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు కాలనీవాసులు వినతి



**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ శంషాబాద్ డివిజన్ ప్రకాష్ నగర్ లోని పోతురాజు దేవాలయం పక్కన సర్వేనెంబర్ 124/1ఘ 124/25ఘ భూమి యజమాని అయినటువంటి షరీఫ్ పోతురాజు దేవాలయ పక్కన మజీద్ నిర్మించడానికి పనులు చేపట్టాడు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుఇట్టి జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళతోపాటు శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావులకు ప్రకాష్ నగర్ కాలనీవాసులు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నర్ర గిరి మాట్లాడుతూ ఈ మసీదు నిర్మించడం వల్ల పోతురాజు దేవాలయాలు ఒక దగ్గర అవుతాయని వీటి వలన భవిష్యత్తులో హిందూ, ముస్లిం గొడవలు ప్రారంభమై మత కలహాలకు దారితీస్తాయని అన్నారు. ఒక మత మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న ఈ నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని నర్రగిరి డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని అట్టి నిర్మాణ పనులు ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్ర యాదగిరి, నర్ర శ్రీను, నర్ర రామారావు, మొక్కల విజయ్ కుమార్, మొక్కల శేఖర్, మక్కల ప్రేమ్, మక్కల నరేష్, మొక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):** ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సకాలంలో బీఎల్ఓలకు అందించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో గల 210, 211, 212 పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావు, నియోజకవర్గ ఎస్ఐఆర్ కన్వీనర్ కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్, బీఎల్ఏ వెంకటేష్, కుల్కచర్ల సర్పంచ్ అంజిలయ్య, మహిపాల్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ, సంబంధిత బీఎల్ఓలు మహేందర్, విజయలక్ష్మి, లక్ష్మి, యాదమ్మలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ఎన్యూమరేషన్ ఫారాలు చేరేలా చర్యలు తీసుకోవాలని, తిరిగి సేకరించిన ఫారాలను నిర్దేశిత గడువులోగా డిజిటైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలని, ఈ ప్రక్రియలో పార్టీ బీఎల్ఏలు బీఎల్ఓలకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు



**కోడంగల్ జూలై 19 ప్రజా జ్యోతి న్యూస్ :** వర్షాకాలం ప్రారంభమైనా సకాలంలో వర్షాలు లేక ప్రజలు ప్రజలతో పాటు ముఖ్యంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారని మైనారిటీ నాయకులు ఎస్ ఎం.గౌసన్ అన్నారు. శనివారం ఎస్ ఎం గౌసన్ అఫ్రోజ్ కాన్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మవరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని మూగజీవాలకు త్రాగేందుకు సమృద్ధిగా నీళ్లు దొరకాలని కోరుతూ ఆదివారం కొడంగల్ పట్టణ శివారులోని ఈ సర్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఖాళీ స్థలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఆదివారం ఉదయం 10:30 గంటలకు స్థానిక జామే మస్జీద్ నుంచి ర్యాలీగా ప్రత్యేక ప్రార్థన స్థలానికి చేరుకొని 11 గంటలకు ప్రార్థనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

ఇల్లూరి క్రాంతి కుమార్
జిల్లా ప్రధాన కార్యదర్శి, టి జి సి పి స్ ఈ యూ తెలంగాణ సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం,



**కోడంగల్ జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలపై కీలక డిమాండ్లు ప్రకటించారు.

ప్రధాన డిమాండ్లు:

**హెల్త్ కార్డుల మంజూరులి:**

రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలయ్యేంత వరకు నగదు రహిత వైద్య సదుపాయం కోసం వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. రిటైర్డ్ ఉద్యోగుల దుస్థితిలి: ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భద్రత, ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల సీపీఎస్ ఉద్యోగులు వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించాలి. పాత పెన్షన్ పునరుద్ధరణలి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఇతర రాష్ట్రాల ఆదర్శంలి: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే సీపీఎస్ ను రద్దు చేశారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పరిగి రోడ్ల రూపురేఖలు మార్చనున్న రూ.185 కోట్ల హ్యామ్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం

**సుల్తాన్‌పూర్ గేట్ వద్ద శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే టీఆర్ఆర్ -- ఆధునిక రహదారులతో నియోజకవర్గ అభివృద్ధి**







**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గ రవాణా రంగ అభివృద్ధికి కీలకమైన రూ.185 కోట్ల హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రహదారి అభివృద్ధి పనులకు శనివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్ గేట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు ఽ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ ఽ పరిశ్రమల శాఖ మంత్రి, వికారాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పరిగి ప్రాంతంలో పెరుగుతున్న వాహన రద్దీ, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు రాకపోకలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భారీ నిధులను మంజూరు చేసిందన్నారు. హ్యామ్ విధానంలో చేపట్టనున్న ఈ రహదారి పనులు పూర్తయితే పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

.(హ్యామ్) ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రత్యేక రహదారి నిర్మాణ

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏయం) అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రత్యేక రహదారి నిర్మాణ విధానం. ఇందులో ప్రాజెక్టు వ్యయంలో కొంత భాగాన్ని ప్రభుత్వం, మిగిలిన భాగాన్ని నిర్మాణ సంస్థ భరిస్తుంది. నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్దిష్ట కాలపరిమితి వరకు నిర్వహణ బాధ్యత కూడా సంస్థదే. దీంతో నాణ్యమైన రహదారుల నిర్మాణం జరిగే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

**రూ.185 కోట్లతో చేపట్టే పనులు**

ఈ ప్రాజెక్టు కింద ప్రధాన రహదారుల విస్తరణ, బలోపేతం, డ్రైనేజీ వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణం, రోడ్డు మార్కింగ్‌లు, సిగ్నల్ సౌకర్యాలు వంటి పలు పనులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. రహదారుల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ప్రమాదాలను తగ్గించేలా ఆధునిక ప్రమాణాలతో పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**...భారీ ర్యాలీ**

శంకుస్థాపన అనంతరం సుల్తాన్‌పూర్ గేట్ నుంచి ఏబీఎస్ ప్లాజా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

**పీఏసీఎస్ ప్రమాణ స్వీకారం**

అనంతరం పరిగి పట్టణంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతంపై నాయకులు కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా, మున్సిపల్ చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# పరిగి ప్రగతికి రూ.1,782 కోట్ల వరం..

**రూ.185 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన ౹ రాఘవాపూర్--నంచర్ల ఫోర్‌లేన్‌కు గ్రీన్ సిగ్నల్ ౹ పరిగిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే టీఆర్ఆర్**







**పరిగి, జూలై 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిగి నియోజకవర్గ అభివృద్ధికి అపూర్వ ప్రాధాన్యం లభించిందని, ఇప్పటివరకు రూ.1,782 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్‌రెడ్డి (టీఆర్ఆర్) తెలిపారు. పరిగి పట్టణంలో రూ.185 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మన్నెగూడ--అప్పా జంక్షన్ ఫోర్‌లేన్ జాతీయ రహదారి, షాద్‌నగర్--పరిగి--వికారాబాద్ రహదారి అభివృద్ధి, గ్రామీణ రోడ్ల నిర్మాణంతో పాటు కొందూరు--పరిగి--లక్ష్మిదేవిపల్లి ఎత్తిపోతల పథకం, 400 కేవీ సబ్‌స్టేషన్, సమీకృత విద్యాసంస్థ, లక్నాపూర్ టూరిజం హబ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాఘవాపూర్ గేట్--నంచర్ల నాలుగు లైన్ల రహదారికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే టీఆర్ఆర్ అభ్యర్థన మేరకు రాఘవాపూర్--నంచర్ల ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పరిగి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.

అదేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, పరిగి ఇండస్ట్రియల్ పార్కులో భవిష్యత్‌లో ఐటీ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయని అన్నారు. అనంతరం పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గృహనిర్బంధం

**రైతుల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా అరెస్టు చేసి కాంచన్ బాగ్ పిఎస్ కు తరలింపు**

**రైతులకు మద్దతుగా తెలిపేందుకు వెళుతుంటే అరెస్టు చేయడం సమంజసం కాదు**

**బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** రైతులకు మద్దతుగా తెలిపేందుకు వెళుతుంటే అరెస్టు చేయడం సమంజసం కాదని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఽరంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహదూర్ గుడా గ్రామంలో బుల్లెట్ ట్రైన్ టర్మినల్ పేరుతో రైతుల భూములను లాక్కోవడాని ఖండిస్తూ గత కొన్ని రోజులుగా రైతుల భూములను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో శనివారం రైతులకు సంఘీభావం తెలియజేయడానికి బయలుదేరిన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు ఉదయం 6 గంటలకు గృహనిర్బంధించి అడ్డుకున్నారు. అయినా వెళ్ళడానికి ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులను సృష్టించి పోలీసులు కార్యకర్తల పై లాఠీచార్జి చేసి అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అనంతరం హైదరాబాద్ లోని కాంచన్బాగ్ పోలీస్ స్టేషన్ తరలించారు. విషయం తెలుసుకున్న కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. రైతులకు మద్దతు తెలిపేందుకు శాంతియుతంగా వెళ్తున్న నాయకులపై లాఠీచార్జి చేసి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే విమానాశ్రయం కోసం ఔటర్ రింగ్ రోడ్డు కోసం త్యాగం చేసిన శంషాబాద్ రైతుల పొట్ట కొట్టేందుకు అధికారులు పెద్ద కుట్రకే పాలు పడ్డారని అన్నారు. రికార్డులలో సర్వే నెంబర్లను మాయం చేసి, ఉన్న నెంబర్లను విస్తీర్ణాన్ని ఇష్టారాజ్యంగా పెంచుతూ పేదలను నాడి రోడ్డుపై పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాల పేరిట అభివృద్ధిని ఆకాంక్షించే ప్రభుత్వాలు దశాబ్దాలుగా నమ్ముకున్న భూమిపైనే జీవనాధారంగా తీసుకున్న పేద రైతులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతు కడుపు కొట్టి ఏ ఒక్కరు బాగుపడినట్లు చరిత్రలోనే లేదన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గోదా పాండు, నాయకులు అడికే జనార్ధన్, రావుల భాస్కర్, సంతు గౌడ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, ఎల్వి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి,రామారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేసిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జులై18,(ప్రజాజ్యోతి)** సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయడంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువత, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, యువత హక్కుల కోసం ఐక్యంగా నిలిచి సభను విజయవంతం చేసిన తీరు తెలంగాణ యువశక్తి సంకల్పానికి నిదర్శనం. యువత గొంతును అణచివేయాలనే ప్రయత్నాలు ఎంత చేసినా, వారి ఆకాంక్షలను ఎవ్వరూ అడ్డుకోలేరని ఈ సభ మరోసారి స్పష్టం చేసింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించడం, తెలంగాణ యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది. ఈ పోరాటంలో భాగస్వాములైన ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి యువతి, యువకుడికి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరోసారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు

## దౌల్తాబాద్ మండలం లో తడి--పొడి (ఏ డబ్ల్యూ డి ) వరి సాగు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం





**దౌల్తాబాద్,జులై 18(ప్రజాజ్యోతి):**దౌల్తాబాద్ మండలం లోని చల్లాపూర్ గ్రామం లో టెర్రత్రాక్ సంస్థ, వస్సన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, అరక రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఏప్ ఓ ఈ ) సహకారంతో తడి--పొడి (ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్ --ఏ డబ్ల్యూ డి వరి సాగు పైలట్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్టేక్‌హోల్డర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెర్రత్రాక్ సంస్థ ప్రతినిధి వైభవ్ మాట్లాడుతూ, దౌల్తాబాద్, దోమ మండలాల్లో నాలుగు క్లస్టర్ల పరిధిలో సుమారు 300 ఎకరాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వస్సన్ ప్రతినిధి రామచంద్రుడు మాట్లాడుతూ, ఏ డబ్ల్యూ డి పద్ధతితో నీటి పొదుపు, అధిక దిగుబడితో పాటు మీథేన్ వాయువు ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. వస్సన్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రత్యేక పీవీసి పైపు ద్వారా నేలలో తేమ స్థాయిని గుర్తించి అవసరమైన సమయంలోనే నీటిని అందించే విధానాన్ని వివరించారు. ఈ పద్ధతిని అమలు చేసే రైతులకు కార్బన్ క్రెడిట్ పథకం కింద ఎకరానికి రూ.400 ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ ) శ్రీమతి తులసి మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాల వ్యవధి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. చల్లాపూర్ సర్పంచ్ రోజా రమేశ్ మాట్లాడుతూ, ఏ డబ్ల్యూ డి కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరిగి మంచి దిగుబడి రావాలని ఆకాంక్షించారు. తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్పతో పాటు రైతులు ఫకీరప్ప, విజయ్‌కుమార్, వెంకట్రాములు, శరణప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వస్సన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉప్పలపాటి అనిల్, సుస్మిత, ప్రేమ్, ప్రోగ్రాం అసోసియేట్ సోండే గోపాల్, మండల రైతు సంఘం సీఈఓ బుగ్గప్ప, అరక ఎఫ్ ఓ సీఈఓ బి. సత్యం, లైవ్‌స్టాక్ ప్రోగ్రాం అసోసియేట్ సి. నర్సిములు, వ్యవసాయ శాఖ అధికారులు ఏ ఈ ఓ వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ నాయకులపై ఎందుకంత అక్కసు?

**ముందస్తు అరెస్టులపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**




**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడంపై ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రి పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో పరిగి పోలీసులు అక్రమంగా బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారని వారు ఆరోపించారు. అరెస్టు చేసిన వారిలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ జాక్ రవికుమార్, ఆనేం ఆంజనేయులు, ఇక్బాల్, బలాల, కుమార్, నరేశ్, హరి తదితరులు ఉన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు ప్రకటించకపోయినా ముందస్తు అరెస్టుల పేరుతో తమను ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

"మేము అడ్డుకోవాలనుకుంటే బీఆర్ఎస్ కార్యకర్తలను ఎవరూ ఆపలేరు. కానీ శాంతియుతంగా ఉన్న నాయకులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం సరైంది కాదు" అని అన్నారు. ఎమ్మెల్యే వైఖరిపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, త్వరలోనే ప్రజలే సమాధానం చెబుతారని హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్

**9బైక్ లు స్వాధీనం చేసుకున్న శామీర్ పేట్ పోలీసులు**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసీపీ చక్రపాణ**

**శామీర్ పేట్, జూలై 18,(ప్రజాజ్యోతి)** ద్విచక్ర వాహనాలు చోరికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.శనివారం జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో వివరాలు తెలిపారు. మల్కాజిగిరి జోన్ మిర్జాల్ గూడకు చెందిన ఏ1 నల్లగండ్ల నవీన్ రాజ్ అలియాస్ బన్నీ (19)తో పాటు మరో ముగ్గురు మైనర్ బాలురులతో కలిసి వరుసగా ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. శుక్రవారం శామీర్ పేట్ పోలీసులు తూంకుంటలోని దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం పై వస్తున్న నల్లగండ్ల నవీన్ రాజ్ ను అనుమానంతో వాహనాన్ని అడ్డుకొని విచారించారు.సరైన పత్రాలు లేకపోవడంతో అదుపులోకి తీసుకుని విచారించగా సైబరాబాద్, మల్కాజ్గిరి జోన్ల పరిధిలోని శామీర్ పేట్,కుషాయిగూడ కాప్రా,కీసర, పేట్ బషీరాబాద్ ఖమ్మం జిల్లాలోని మునుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 9 ద్విచక్ర వాహనాలను చోరికి గురిచేసినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు ఏసీపీ తెలిపారు. చోరి చేసిన వాహనాలను మేడ్చల్ మండలం కండ్లకోయ సమీపంలోని సిఎంఆర్ ఆస్పత్రి వద్ద ఉంచారని తెలిపారు. నిందితుడి నవీన్ రాజ్ తో పాటు మరో ముగ్గురు మైనర్ బాలురులు 20 నుంచి 30ద్విచక్ర వాహనాలను దొంగిలించి ఒకేసారి విక్రయించాలని ప్రణాళికలు రూపొందించినట్లు విచారణలో తెలినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు నవీన్ రాజ్ ను రిమాండ్ కు తరలించగా, ముగ్గురు



మైనర్లను జువైనెల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచినట్లు ఏసీపీ చక్రపాణి తెలిపారు.
శామీర్ పేట్ ఎస్సై శశివర్ధన్ రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా వాహనాల దొంగతనాల ముఠాగుట్టును బట్టబయలుచేయడంతో ఎసిపి చక్రపాణి ప్రశంసిస్తూ లివార్డులు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్, సీఐ కొండా నర్సింహారెడ్డి, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా మార్చారు

**విద్యా వ్యవస్థలో మార్పుకోసం 'ఛత్రోంకి గూంజ్'**

**విద్యార్థి విభాగం జాతీయ నాయకుడు కరుణాకర్ రెడ్డి**

**చేవెళ్లలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి**

**చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి):** దేశంలో విద్యను హక్కుగా కాకుండా వ్యాపారంగా మార్చేశారని, దీనివల్ల సామాన్య, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర భారం పడుతోందని విద్యార్థి విభాగం జాతీయ నాయకుడు కరుణాకర్ రెడ్డి విమర్శించారు. లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ



చేపట్టిన 'ఛత్రోంకి గూంజ్' కార్యక్రమంలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. విద్యార్థి విభాగం జాతీయ నాయకుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులతో సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చడం వల్ల పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, విద్యా ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకులు, అక్రమాలు చోటుచేసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించడం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలపై ఆరోపణలు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా పరీక్షా వ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకురావాలని, పేపర్ లీక్‌లకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, విద్యను అందరికీ అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు నాయకులు, పాల్గొన్నారు.

# ఒకే రోజు 840 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

**రూ. 30 వేల కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్**

**నగరం నలువైపులా హైడ్రా భారీ ఆపరేషన్లు**

**శంషాబాద్ మండలం బహాదుర్ గూడలో 650 ఎకరాలులి**

**రాయదుర్గంలో 84 ఎకరాలు**





**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** నగరం నలువైపులా శనివారం హైడ్రా భారీ ఆపరేషన్లను నిర్వహించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల్లో ఒకే రోజు 840 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. వీటి విలువ రూ. 30 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. భారీ పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా ఈ భారీ ఆపరేషన్లను నిర్వహించింది. తప్పుడు పత్రాలతో, సర్వే నంబర్లతో వందల ఎకరాలు కాజేయాలని చేస్తున్న వారి ప్రయత్నాలకు హైడ్రా శనివారం చెక్ పెట్టింది. ఇందులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలోని 62,28 సర్వే నంబర్లలో 650 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇదే జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో 84 ఎకరాల ప్రబుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మేడ్చల్ – మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల పరిధిలోని కంటోన్మెంట్ 106 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం విలేజ్‌లోని సర్వే నంబరు 46లో ఉన్న 84 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసింది. ఇలా మొత్తం 840 ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం హైడ్రా కాపాడింది.

**ప్రభుత్వ భూమిని వ్యవసాయ భూమిగా**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలోని శంషాబాద్ విమానాశ్రయ రన్‌వేకు దక్షిణ భాగంలో ఉన్న 650 ఎకరాల భూమికి ఆనుకుని ఓఆర్‌ఆర్ కూడా ఉండడంతో ఈ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. అంతే రైతుల దగ్గర రూ. లక్షల్లో కొనేసి.. రూ. కోట్ల విలువైన భూమిని కాజేయాలని ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే చాలామంది రైతులు అమ్ముకుని వెళ్లిపోయారు. 1954 ఖాస్రా పహాణీ ప్రకారం సర్వే నంబర్లు 62,28లో ఉన్న 650 ఎకరాలు ప్రభుత్వ భూమిగా రికార్డులు చెబుతున్నాయి. 2002--2006లో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో "ఎంజాయ్‌మెంట్ సర్వే" నిర్వహించి, భూముల ఆక్రమణలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చే ప్రయత్నం చేశారు. క్రమబద్ధీకరించే ప్రతిపాదనను ప్రభుత్వం వద్దకు పంపినా, 2006లో సిసిఎల్ఏ తిరస్కరించింది. అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో భూముల కేటాయింపుపై నిషేధం ఉందని పేర్కొంది. దీంతో క్రమబద్ధీకరణ అంశం పూర్తిగా ముగిసిన అంశంగా రికార్డులకెక్కింది. ప్రస్తుతం కూడా ప్రభుత్వం తమదిగా పేర్కొంటున్న భూముల్లో గ్రామస్తులతో పాటు.. పలువురు ఫామ్ హౌస్‌లు కట్టుకుని వ్యవసాయం చేస్తూ కొనసాగుతున్నారు. ఈ మేరకు వారిని ఖాళీ చేయించి ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడింది.

# సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి.

**కాంగ్రెస్ శ్రేణులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు**

**ఉప్పల్,జులై 18,(ప్రజాజ్యోతి):** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ భారత్ నగర్ విజేత స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని



సూచించారు. కార్యక్రమంలో ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,అఫ్జల్,అలుగుల అనిల్ బుత్కూరి మదన్ గౌడ్ నవీన్,రామ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కోమట్ రెడ్డి కృష్ణ రెడ్డి,ఇర్షాద్,నయీం,అఫ్రోజ్,ఆసిఫ్,వాహెద్ ,బంటి,ఈశ్వర్,విజయ్,మోసిన్,శ్రీనివాస్,మోహన్ నాయక్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# యువ సంగ్రామానికి తరలిన బిఆర్ఎస్ నేతలు



**చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి):** సరూర్‌నగర్‌లో నిర్వహించిన నిరుద్యోగ యువ సంగ్రామ సదస్సుకు బీఆర్ఎస్ చేవెళ్ల నాయకులు, కార్యకర్తలు శనివారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. చేవెళ్ల మండలం అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంకు వెళ్లారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకే నిరుద్యోగ యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలనే లక్ష్యంతో చేవెళ్ల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరిన ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి

**ఉప్పల్ నుండి బైక్ ర్యాలీతో బయలుదేరిన బి ఆర్ ఎస్ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగులు,**



**ఉప్పల్,జులై18,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సరూర్ నగర్ స్టేడియంలో యువ సంగ్రామ సదస్సుకు ఉప్పల్ డివిజన్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించిన పూడూరి జితేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి, అన్య బాలకృష్ణ, చింతల్ నరసింహ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, పంగ రాజేష్ రెడ్డిసంబటి నరేష్ అన్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి బజారు అర్జున్ గౌడ్, రావుల నవీన్ గంధం ప్రవీణ్ గౌడ్, భూతూర్కారి నవీన్ గౌడ్ కన్నయ్య స్వామి పృథ్వి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులకు బ్యాగులు, షూస్ పంపిణీ

**తల్లిదండ్రుల సహకారంతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్**

**మాజీ ఎంపిటిసి కందికొండ సత్యం గౌడ్**



**చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి):** విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ కందికొండ సత్యం గౌడ్ అన్నారు. శనివారం గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు పంపించాలని కోరారు. పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత పాఠశాలలో ఏం బోధించారో తెలుసుకోవడంతో పాటు హోంవర్క్ చేయించడం, చదువుపై పర్యవేక్షణ చేయడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయుల బోధనకు తల్లిదండ్రుల సహకారం కూడా తోడైతే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని, విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహాయం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి ఆనంద దేవస్థానం వారి ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర



**శేరిలింగంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి):** జగన్నాథ రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ...మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.శనివారం కొండాపూర్ డివిజన్ రోలింగ్ హిల్స్ లో గచ్చిబౌలి ఆనంద దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి రథయాత్రను ప్రారంభించిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ,జగన్నాథ రథయాత్రా మన ధర్మం, సమానత్వం, ఐక్యతకు మరియు భారతీయ సంస్కృతికి నిదర్శనమని,ఈ రథయాత్రలో అందరూ భక్తితో శ్రద్ధలతో నడవటం వల్ల అందరం ఒక్కటే అనే భావన వస్తుందన్నారు, బీజేపీ ఎప్పుడూ మన సంస్కృతి,సంప్రదాయాలు కాపాడటంతో పాటు దేశ ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని,మోదీ గారు మన చరిత్ర ను ,మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ,దేశ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, అయోధ్య రామ మందిర నిర్మాణం, వారణాశి కాశి విశ్వనాథ్ ఆలయ ఆధునీకరణ, సబర్మతి, గంగా, యమునా నదుల సుందరీకరణ, ఇలా ఎన్నో చేశారని గుర్తు చేశారు, ముఖ్యంగా మన దేశ యువత అందరూ మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, విలువలను తెలుసుకొని ధర్మాన్ని కాపాడుతూ సమాజ సేవలో పాల్గొనాలని, మన పండుగలు, యాత్రలు ప్రజలందరిని ఒక్కటిగా కలిపే శక్తిగా మారాలన్నారు, జగన్నాథ స్వామి కృపతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# వాక్ ఫ్రీ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన సీఎంసీ

**శేరిలింగంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పాదచారులకు సురక్షితమైన, అడ్డంకులు లేని ఫుట్‌పాత్‌లను అందించాలనే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వారాంతపు వాక్ ఫ్రీ కార్యక్రమంలో భాగంగా శనివారం మూడు జోన్‌ల పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 15 సర్కిళ్లలోని 16 ప్రాంతాల్లో 16.7 కిలోమీటర్ల మేర తనిఖీలు నిర్వహించి, 420 ఆక్రమణలను తొలగించారు.

కుత్బుల్లాపూర్ జోన్....

7 సర్కిళ్లలోని 8 ప్రాంతాల్లో మొత్తం 8.2 కిలోమీటర్ల మేర చేపట్టిన డ్రైవ్‌లో 197 ఆక్రమణలను తొలగించారు.

చింతల్, జీడిమెట్ల, కొంపల్లి, గాజులరామారం, నిజాంపేట్, దుండిగల్, మెద్చల్ సర్కిళ్లలో ఆక్రమణల తొలగింపు చేపట్టారు.

కూకట్‌పల్లి జోన్....

3 సర్కిళ్లలోని 3 ప్రాంతాల్లో 1.5 కిలోమీటర్ల మేర డ్రైవ్ నిర్వహించి 67 ఆక్రమణలను తొలగించారు. ఈ చర్యలు మాదాపూర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి సర్కిళ్లలో



చేపట్టబడ్డాయి.

శేరిలింగంపల్లి జోన్...

5 సర్కిళ్లలోని 5 ప్రాంతాల్లో 7.0 కిలోమీటర్ల మేర డ్రైవ్ నిర్వహించి 156 ఆక్రమణలను తొలగించారు. నార్సింగి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, మియాపూర్, సెరిలింగంపల్లి సర్కిళ్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారాంతపు వాక్ ఫ్రీ కార్యక్రమం ద్వారా ఫుట్‌పాత్‌లను ఆక్రమణల నుంచి విముక్తం చేసి, పాదచారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన




రాకపోకలను కల్పించడం లక్ష్యంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు కొనసాగిస్తోంది. దుకాణదారులు, వీధి వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, ప్రజలు ఫుట్‌పాత్‌లు, ప్రజా స్థలాలను ఆక్రమించకుండా సహకరించాలని, పాదచారులకు అందుబాటులో ఉండే ప్రజా మౌలిక వసతులను పరిరక్షించడంలో భాగస్వాములు కావాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

గత తొమ్మిదిన్నర ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా నిర్మించని బిఆర్ఎస్ మోసాలను ప్రజలు తిప్పి కొట్టాలి

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి









**తలకొండపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....గ్రామంలోనిస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి అభిమానించి గెలిపించినందుకు మీ రుణాన్ని అభివృద్ధి పనులతో తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి బీద ప్రజల కోసం 3608 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా కొండపల్లి మండలంలోని చౌదర్‌పల్లికి 12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 4 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించుకోవడం శుభపరిణామమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఎక్కడ ఏ గ్రామంలో పర్యటిస్తున్న ప్రతిచోటా మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలని పెద్ద ఎత్తున కోరుతున్నారని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తొలి విడత పూర్తయిందని, ప్రస్తుతం రెండో విడత కొనసాగుతోందన్నారు. వచ్చే ఏడాది మూడో విడత కూడా అమలు చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం తోమ్మిదినర సంవత్సరాలు అధికారంలో ఉండి డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే బిఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి ఇండ్లు మంజూరులో పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీడీవోకు సూచించారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు గడిచిన ఇంకా గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎదురుచూడాల్సి రావడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, భవిష్యత్తులో చేయి చాచే పరిస్థితి రాకుండా విద్యే ఆయుధమని సూచించారు. తలకొండపల్లి మండలంలో రూ. 200 కోట్ల వ్యయంతో 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నామని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం కులాల పేరుతో విద్యార్థులను విభజించిందని విమర్శించారు. కల్వకుర్తిలో 100పడకల ఆసుపత్రిని బీద ప్రజల కోసం నిర్మించామని అదేవిధంగా ఆమనగల్ పట్టణ కేంద్రంలో రూ. 18 కోట్ల వ్యయంతో అధునాతన పద్ధతిలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించామని అది ప్రారంభ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశామని, ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ఏ ఒక్కరు కూడా నాకు సిసి రోడ్లు కావాలని అడగడానికి వినతి పత్రాలు ఇవ్వకుండా చేస్తానని సభాముఖంగా ఎమ్మెల్యే మరో అడుగు ముందుకేసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహ ముదిరాజ్, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు రఘు రాములు, చౌదర్పల్లి గ్రామ ఉపసర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్త, శ్యామసుందర్ రెడ్డి, చెర్ల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో సీతారావమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి, అవంచ నరసింహారెడ్డి, పయ్యావుల రమేష్ యాదవ్, కాకి కృష్ణ, అంబాజీ, సర్పంచులు కడారి రామకృష్ణ యాదవ్, అవురుచింతల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతి రెడ్డి, చెన్నకేశవులు, ఆరీఫ్, రవి కిరణ్ రెడ్డి, రాజేందర్, శ్రీశైలం, పవన్, గ్రామ సెక్రటరీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ గూడ భూసేకరణలో రణరంగం

పోలీసుల, రైతుల మధ్య తోపులాట ఉద్రిక్తత

పోలీసుల పైకి రాళ్లు, కుర్చీలు విసిరిన రైతులు

చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి పై కారం చల్లిన మహిళా రైతులు

గాయపడ్డ పలువురు పోలీసులు

108 లో చికిత్స అందించిన వైద్య సిబ్బంది

కారం కొట్టిన మహిళలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహుదూర్ గూడ లో శనివారం సాయంత్రం ఉద్రుతత చోటుచేసుకుంది. బహాదుర్ గూడ లోని 650 ఎకరాల ప్రభుత్వ భూ సేకరణ విషయంలో శనివారం ఉదయం నుంచి వందల మంది పోలీసులు, హైడ్రా, రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవడానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న తరుణంలో, రైతులు ఆందోళన చేయడంతో పోలీసులకు రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోనుంది. దీనికి రైతులు తీవ్ర హాగ్రానికి లోనై తమకు న్యాయం చేయకుండా మీరు ఎలా భూమిని స్వాధీనం చేసుకుంటారని ఏకంగా పోలీసుల పైకి రాళ్లు కుర్చీలను విసిరారు పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టే సమయంలో కొంతమంది మహిళా రైతులు పోలీసుల పైకి కారం పొడి చల్లారు ఈ దాడిలో చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డిల కళ్ళలో కారం పడడంతో గాయపడ్డారు. వెంటనే వారికి అక్కడే



ఉన్న 108 లో చికిత్స అందించారు. గాయపడ్డ పలువురు పోలీసులకు కూడా చికిత్స అందించారు. పోలీసులపై కారం చల్లిన ఇద్దరు మహిళ రైతులను పోలీసులు అదుపులోకి తీసుకొని ఆందోళన కారులను చెదరగొట్టారు.





# శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎలుగని ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ ను మండల సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సర్పంచులందరూ తనను మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. సర్పంచుల పక్షాన ఉండే సర్పంచులకు రావలసిన హక్కుల సాధన కొరకై నిరంతరం పోరాడుతానన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక వస్తువుల కల్పన కొరకు నిధులు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా సర్పంచ్లందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. సర్పంచులకు ఏ అవసరం వచ్చిన తను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.

# హస్మత్‌పేట్‌లో 20 ఏళ్లుగా మూతపడిన గోదాంలో అగ్నిప్రమాదం

టపాసులు పేలడంతో భారీ శబ్దాలు

భయాందోళనకు గురైన స్థానికులు





**బోయినపల్లి, జూలై 18. (ప్రజా జ్యోతి):** దహస్మత్‌పేట్ డివిజన్‌లో సుమారు 20 ఏళ్లుగా మూతపడిన ఓ గోదాంలో శనివారం అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో ఒక మూలన మిగిలి ఉన్న టపాసులకు మంటలు అంటుకోవడంతో అగ్ని వేగంగా వ్యాపించింది. టపాసులు వరుసగా పేలిపోవడంతో భారీ శబ్దాలు వినిపించాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనపై సమాచారం అందుకున్న అల్వాల్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రశాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించి అగ్నిప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# మధ్యప్రదేశ్ తహసీల్దర్లకు భూభారతి పోర్టల్‌పై శిక్షణ



**చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి వ్యవస్థపై మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తహసీల్దార్ల బృందానికి శంకర్‌పల్లి తహసిల్దార్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి. సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ సెషన్ జరిగింది. చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), పార్థసింహారెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య భూభారతి పోర్టల్ వినియోగం, భూ రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ సేవలు, పోర్టల్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సవివరంగా అవగాహన కల్పించారు. భూ భారతి వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ అధికారులు పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

తలకొండపల్లి ఎంపీడీవో సీతారావమ్మ





**తలకొండపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో ఉన్న నర్సరీని శనివారం ఎంపీడీవో సీతారావమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వాతావరణ సమతుల్యకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని వారు అన్నారు. నర్సరీని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మొక్కలు ఎదిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఫలాలు అందించే చెట్లను ఎక్కువ సంఖ్యలో నాటాలని సిబ్బందికి సూచించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలపై సిబ్బంది తిసుకుంటున్న జాగ్రత్తల పట్ల ఎంపీడీవో ఆనందం వ్యక్తం చేశారు. నర్సరీ వద్ద 20,20 కమ్యూనిటీ సోఫిట్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి అక్కడ తడి, పొడి చెత్తను వేరు చేసే సందర్భాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ కృష్ణ, గ్రామ సెక్రెటరీ మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, నర్సరీ సిబ్బంది తదితరులున్నారు

# మీ ఓటు మీ హక్కు మీ బాధ్యత మన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి,జూలై 18 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి వి. జగదీశ్వర్ వెంట మియాపూర్ యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజలేనని,ఆ ప్రజల శక్తికి ప్రతీక ఓటు హక్కేనని అన్నారు.ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, అది దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతతో పాటు రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్నారు.అలాగే,ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయడం, వివరాల్లోని తప్పులను సవరించడం,చిరునామా మార్పులను నమోదు చేయడం, అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆయన విజ్ఞప్తి చేస్తూ,మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించండి.పేరు లేకుంటే వెంటనే నమోదు చేసుకోండి. వివరాల్లో మార్పులు ఉంటే సవరించుకోండి. అలాగే మీ కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు, పొరుగువారిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి ఓటరు నమోదు పట్ల అవగాహన కల్పించండి అని పిలుపునిచ్చారు.

# చీకట్లో ఉన్న యెన్కెపల్లి గ్రామానికి వెలుగులు

**పదవి లేకున్నా ప్రజాసేవలో మాజీ సర్పంచ్ సంఘం వినాయకరావు.. సొంత నిధులతో 15 విద్యుత్ దీపాలు**

**జీవన్‌గూడలో పిచ్చి మొక్కల తొలగింపు.. కుమ్మరి రాము, వద్దే సురేష్ సేవాభావానికి ప్రశంసలు**

**ఇంటి పన్ను ఆలస్యమైతే పెనాల్టీ.. సేవలో మాత్రం ముందున్న ప్రజాప్రతినిధులు**

**గ్రామానికి సేవ చేయాలంటే పదవి కాదు మంచి మనసు చాలు' అని నిరూపించిన స్థానిక నాయకులు**







**మొయినాబాద్ :జూలై 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇంటి పన్ను సకాలంలో చెల్లించని వారికి పెనాల్టీలు విధిస్తున్న అధికారులు, ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ సంఘం వినాయకరావు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు 15 కొత్త విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో మళ్లీ వెలుగులు నిండగా, రాత్రివేళల్లో ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడింది. ఆయన సేవాభావాన్ని గ్రామస్థులు హర్షిస్తూ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జీవన్‌గూడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్ల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను శనివారం ఉదయం బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాము, వద్దే సురేష్ డోజర్ సహాయంతో తొలగించారు. దీంతో రహదారి పరిశుభ్రంగా మారి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తొలగాయి. గ్రామాభివృద్ధి కోసం పదవి అవసరం లేదని, మంచి మనసు, సేవాభావం ఉంటే సమాజానికి ఎంతో మేలు చేయవచ్చని సంఘం వినాయకరావు, కుమ్మరి రాము, వద్దే సురేష్ చేసిన సేవలు మరోసారి చాటిచెప్పాయని గ్రామస్థులు పేర్కొన్నారు.

# డంపింగ్ యార్డ్ హటావో- దర్గా బచావో

**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.**

**ఎన్ని అడ్డంకులు సృష్టించిన డంపింగ్ యార్డ్ ను అడ్డుకొని తీరుతాం**

**మంగళవారం డంపింగ్ యార్డ్ పై కలెక్టర్ స్పష్టత ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

**ఎన్ని కేసులైన భయపడే ప్రసక్తే లేదు.**

**ప్రభుత్వాన్ని ఎదిరిస్తాం, డంపింగ్ యార్డ్ ను తరిమేస్తాం.**






**కొత్తూర్ జులై 18 (ప్రజా జ్యోతి)** సిద్దాపూర్ గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం జేఏసీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ హటావో దర్గా బచావో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, సర్పంచి ఎర్రోళ్ల జగన్, నాయకులు దేవేందర్, సురేందర్,నవీన్ చారి లతో పాటు ఖాజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలో కలెక్టరెట్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అడ్డంకులు సృష్టించిన మా పోరాటాలను కొనసాగిస్తాం, ప్రభుత్వాన్ని ఎదిరిస్తాం, డంపింగ్ యార్డు ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా తరిమేస్తామని ఆయన పేర్కొన్నారు. సిద్దాపూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల లో, గిరిజన తండాలలో ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యపరిచి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని చెత్తను మా ప్రాంతంలో దంపు చేస్తే త్రాగు సాగునీరు గాలి కలుషితమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు డబ్బింగ్ అడ్డుకో అతి చెరువులోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన జహంగీర్ దర్గా ఎస్టీ గురుకుల పాఠశాల అతి పురాతనమైన అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఉందని అన్నారు. డంపు కంపుతో భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసి, ఓటర్ల కాళ్లు మొక్కి, భారీ మెజార్టీతో మా ఎమ్మెల్యే శంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని మీకు బహుమతిగా అసెంబ్లీకి పంపుతే మీరు మాకు ఇచ్చే బహుమతి చెత్త కుప్పలా, మా కష్టమే మీరు గద్దెనెక్కిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోకూడదని గుర్తుచేశారు. తమ ఎమ్మెల్యే శంకర్ పై నమ్మకు ఉందని, ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అమలుపరిచిన 641 జీవోను వెంటనే ఉపసంహరించుకొని, ఎమ్మెల్యే శంకర్ కు గౌరవం దక్కించేవిధంగా చూడాలని ఆయన కోరారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ లోని ఉండుకుంటూ, డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రభుత్వంపై పోరాటాలు చేపడతామని ఆయన అన్నారు. పార్టీ ముఖ్యం కాదని, ప్రాంత ప్రజల ప్రాణాలే ముఖ్యమని అన్నారు. శాంతియుతంగా ఉద్యమం చేపట్టి, డంపింగ్ యార్డ్ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చేందుకు కార్యాచరణ చేపడితే దానిని నీరుగార్చేవిధంగా పోలీసులు ముందస్తుగానే తమ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, అదేవిధంగా పెంజర్ల సర్పంచ్ జగన్, సీనియర్ నాయకులు కర్రోళ్ల సురేందర్, దేవేందర్ ముదిరాజ్, నవీన్ చారి ఇతర నాయకులను అరెస్టు చేసి స్టేషన్ లో పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ సంగ్రామ సదస్సుతో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం: మన్నె క్రిశాంక్

**కేటీఆర్ సభకు కంటోన్మెంట్ నుంచి వేలాది మంది యువకులతో తరలివెళ్లిన బీఆర్ఎస్ నేతలు**



**బోయిన్ పల్లి, జూలై 18.(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యూత్ సంగ్రామ సదస్సుకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి వేలాది మంది యువకులతో కలిసి ఆయన బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ, ప్రజలను, ముఖ్యంగా యువతను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు సహా అన్ని హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.యూత్ సంగ్రామ సదస్సు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, యువత గొంతుకగా బీఆర్ఎస్ నిలుస్తుందని తెలిపారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలే తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కంటోన్మెంట్ మాజీ అధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మెంబర్ పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ ఐ సర్వే సజావుగా జరిగేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు బిఎల్ఏ ల నియామకం:

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూలై 18 (ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ - 2026 కార్యక్రమం శేరిలింగంపల్లి డివిజన్‌లో సజావుగా,సులువుగా జరిగేందుకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.అందులో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్, తారానగర్,లింగంపల్లి విలేజ్ లలో స్థానిక నాయకులతో కలిసి ఎస్ఐఆర్ సర్వే ను పర్యవేక్షించిన కార్పొరేటర్.25-06-2026 నుండి 03-08-2026 వరకు జరుగుతున్న బిఎల్ఓ ల ఇంటింటి ధృవీకరణ ప్రక్రియకు సహకారం అందించేందుకు డివిజన్‌లోని ముఖ్య ప్రాంతాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయించారు.అంతేకాకుండా బిఎల్ఓ లకు సహాయపడే విధంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి ఎస్ఐఆర్ సర్వేను వేగవంతం చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో హెల్ప్ డెస్క్‌లు బిఎల్ఏ లను ఏర్పాటు చేశామని.. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.కొత్త ఓటు నమోదు, చిరునామా మార్పు, తప్పుల సవరణలకు 10-08-2026 నుండి 09-09-2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, తుది ఓటరు జాబితా 12-10-2026న ప్రచురితమవుతుందని తెలిపారు. హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఫారమ్-6, 7, 8 నింపడంలో సహాయం అందిస్తారని పేర్కొన్నారు.అసిస్టెంట్ ఎలక్ట్రానిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తో ఫోన్ లో చర్చించి ఎస్ఐఆర్ సర్వేలో ఎలాంటి లోపాలు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించిన కార్పొరేటర్.ఈ కార్యక్రమంలో నొడల్ ఆఫీసర్ శ్రీనివాస్,సువర్వైసోర్ దీపక్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మహేష్ గౌడ్, లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, వార్డు మెంబెర్ కవిత గోపి కృష్ణ, పొట్ట మల్లికార్జున్ యాదవ్,లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ జనరల్ సెక్రెటరీ దేవులపల్లి శ్రీనివాస్,నటరాజ్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, అజయ్,రోహిత్,భరత్,రేవంత్,నర్సింగ్,ఉదయ్, అబ్దుల్,దేవులపల్లి శ్రీనివాస్,గోపి తదితర బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక పార్కు కోసం భూ సేకరణ ముమ్మరం

**రైతులతో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి**

**సేకరించిన భూముల్లో త్వరలోనే పారిశ్రామిక పార్కు**

**70 ఎకరాలకు రూ. 80 కోట్లు కేటాయించిన ప్రభుత్వం**

**ఎకరానికి రూ. 30 లక్షలు 121 గజాల ప్లాట్లు**

**ఇప్పటికే బ్యాంకులో డిపాజిట్ అయిన పరిహారం**

**భవ్య స్కీమ్ కు ఎంపికైన మొండిగౌరెల్లి గ్రామం**



**యాచారం, జులై 18 (ప్రజాజ్యోతి):** పారిశ్రామిక పార్కుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనున్నట్లు ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆర్డీవో శనివారం మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు కోసం భూములు కోల్పోతున్న రైతులతో పరిహారం విషయమై సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో రైతులతో గ్రామసభ నిర్వహించారు. పారిశ్రామిక పార్కు కోసం ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణను ముమ్మరం చేసిందన్నారు. 127, 19, 68 సర్వే నెంబర్లలో భూ సేకరణ సర్వే జరిగిందని, సేకరించిన భూముల్లో త్వరలోనే పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భూములు కోల్పోతున్న అసైన్డ్ రైతులకు మొదట పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సర్వేనెంబర్ 127లో 122 ఎకరాలకు 70 ఎకరాల సేకరించినట్లు చెప్పారు. అయితే మిగిలిన భూమిని కబ్జా కింద తీసుకుంటున్నట్లు చెప్పారు. 70 ఎకరాలకు గాను ప్రభుత్వం రూ. 80 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. కాగా పట్టా భూములకు, కబ్జా భూములకు సమానంగానే పరిహారం అందజేస్తామన్నారు. గతంలో రైతులు మెరుగైన పరిహారం కోరారని ఇందుకుగాను ఎకరాకు రూ. 30 లక్షల పరిహారంతో పాటు 121 గజాల ప్లాట్లు ప్రభుత్వం కేటాయించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే బ్యాంకులో పరిహారం డిపాజిట్ అయిందని చెప్పారు. భవ్య స్కీం కింద గ్రామం ఎంపిక జరిగిందని పారిశ్రామిక పార్కులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రానున్నట్లు చెప్పారు. మూడు సర్వే నెంబర్లలోని రైతులందరికీ వేరువేరుగా కాకుండా ఒకేసారి పరిహారం చెల్లించాలని రైతులు ఆర్డిఓను కోరారు. కార్యక్రమంలో తాహసిల్దార్ అయ్యప్ప, డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్, సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు తాండ రవీందర్ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జూలపల్లి గ్రామ అభివృద్ధిని అడ్డుపడుతున్న సర్పంచ్



**తలకొండపల్లి,జూలై 18 (ప్రజాజ్యోతి)** గ్రామ అభివృద్ధి పనుల్లో సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అడ్డంకులు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు శనివారం మండిపడ్డారు.శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ...అభివృద్ధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపణ చేస్తున్న జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ పై కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామాల అభివృద్ధిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముందంజలో ఉన్నారని వారు సూచించారు.ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేదిలేదని కాంగ్రెస్ నేతలు ధ్వజంమెత్తారు.జూలపల్లి గ్రామంలో సిసి రోడ్ల గురించి గతంలో మేమే వేయిస్తాము అని చెప్పి,ఇప్పుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిపై నిందలు వేయడం తగదన్నారు.చిత్తశుద్ధి ఉంటే తీర్మానాలు,అంచనాలు ఇవ్వండని తెలిపారు.తీర్మానాలు ఇస్తే ఎమ్మెల్యేతో మాట్లాడి 100 రోజుల్లో అన్ని పనులు పూర్తి చేసి చూపిస్తామని సవాలు విసిరారు.సర్పంచ్ గతంలో ఒక పార్టీతో, హఇప్పుడు మరో పార్టీతో కలిసి పనిచేస్తున్నారని అరోపించారు.సోషల్ మీడియాలో సందేశాలు పెట్టడం తప్ప పనిలేదని విమర్శించారు.ఇతర పార్టీ కంటే నాలుగు రెట్లు నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.గ్రామంలో భూ సమస్యపై మాట్లాడుతున్న సర్పంచ్ తీరు పట్ల నాయకులు మాట్లాడుతూ... సీసీఎల్ లో గత ప్రభుత్వ హయాంలోనే వచ్చిందని యాది మరిచారా అని సర్పంచ్ పై ధ్వజమెత్తరు.రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,ముదిగొండ సంజీవ తదితరులున్నారు.

# అభివృద్ధికి, ప్రాజెక్టు రావడానికి తాము వ్యతిరేకం కాదు

రైతుల భూమికి, భూమి నష్టపరిహారంగా ఇవ్వాలి

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

బహదూర్ గూడలో రైతులు చేస్తున్న భూ పోరాటానికి మద్దతు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి నాయకులు





**రాజేంద్రనగర్, జూలై 18 (ప్రజా జ్యోతి)** అభివృద్ధికి, ప్రాజెక్టు రావడానికి తాము వ్యతిరేకం కాదని బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ లో బుల్లెట్ ట్రైన్ హబ్ కొరకు భూ సేకరణను నిరసిస్తూ రైతులు చేస్తున్న భూ పోరాట ధర్నాకు శనివారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ సంపూర్ణ మద్దతు పలికారు. రైతులకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసిన ప్రభుత్వ భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకుందన్నారు. శంషాబాద్ మండలం బహదూర్గూడా లో గత 70 ఏళ్లుగా రైతులు తమ పొలాలను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. బుల్లెట్ ట్రేన్ హబ్ వస్తుందని బహుదూర్గుడాలో ఉన్న 650 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని, వందలాది మంది పోలీసులను హైడ్రా వచ్చి ఫెన్సింగ్ వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అభివృద్ధికి ప్రాజెక్టులు రావడానికి బిజెపి పార్టీ తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని కానీ రైతుల వద్ద భూములు లాకుంటే వారికి నష్టపరిహారంగా మరోచోట భూములు కేటాయించాలన్నారు. నష్టపరిహారం చెల్లించకుండా పోలీసులతో బెదిరింపుల గురి చేసి భూములు లాక్కుంటామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిటికెల వెంకటయ్య, వడ్డే చంద్రయ్య, వంశీ యాదవ్,బత్కు శ్రీనివాస్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



**యాచారం, జులై 18 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్బిఎస్), వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్, గ్రామపంచాయతీల్లోని ఇతర సమస్యలపై సమావేశం నిర్వహించారు. వన మహోత్సవం ద్వారా పచ్చదనం పెంపొందించేలా వర్షాకాలంలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులంతా సకాలంలో ఇళ్లు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఇందుకోసం వెనుకబడిన వారిని ప్రోత్సహించాలన్నారు. కుటుంబ పెద్ద అకస్మాత్తుగా మరణించడంతో ఎన్ఎఫ్బిఎస్ పథకం ద్వారా సాయం అందుతుందని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంలో ఈ పథకం దోహదపడుతుందన్నారు. విబిజి రామ్ చట్ట ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, పలువురు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది డబల్ ఇంజిన్ సర్కారే

కలిసి పని చేద్దాం.. కాషాయ జెండా ఎగురేద్దాం

కార్యకర్తలే పార్టీ కి బలగమన్న ఎమ్మెల్సీ కొమరయ్య





**శేరిలింగంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య దిశానిర్దేశం చేశారు.

శనివారం హైదరాబాద్ బోయినపల్లిలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న పారీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలో బిజెపి బలోపేతం, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో గెలుపు వ్యూహాలపై కమలం పార్టీ పెద్ద దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే గత 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో, ఈ రెండున్నరెళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను, ఆ పార్టీల వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగితోంది.నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రతి గడపకూ చేరేలా చూడాలి.బోగస్ ఓట్ల ఏరివేత కోసం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.ప్రతి కార్యకర్త అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడటం ఖాయమని, ఆయన అన్నారు. అందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి, పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేయాలి అని అన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మనందరి ఏకైక లక్ష్యం వారు తెలిపారు.

# యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిన గులాబి శ్రేణులు



**తలకొండపల్లి,జూలై 18 (ప్రజాజ్యోతి)** ప్రజలకు ఇచ్చిన హామీలను మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా హైదరాబాద్ పట్టణ కేంద్రంలోని సరూర్నగర్ లో శనివారం జరిగే యువ సంగ్రామ సదస్సుకు తలకొండపల్లి మండలం నుండి భారీగా గులాబీ శ్రేణులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.ఉద్యోగాలు,ఉపాధి వనరులు చూపకుండా తెలంగాణ యువతను మోసం చేసిందని మండిపడ్డారు.హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వ నిలదీస్తూనే ఉంటామని,రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మరో మారు కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తామని చెప్పారు.యువ సంగ్రామ సదస్సుకు నియోజకవర్గంలోని నలుమూలల నుండి గులాబీ శ్రేణులు ఊహించని రీతిలో తరలివచ్చారని తెలిపారు.దీంతో యువనేతల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు లలిత జ్యోతయ్య,గోపాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు నాయకులు తుమ్మ రమేష్,కటికేల పాండు యాదవ్,రవి,నరసింహ,శ్రీను,వెంకటేష్,వంశీ,మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ యువకులు తదితరులు ఉన్నారు.

# అందెశ్రీ స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**ఉప్పల్,జులై18,(ప్రజాజ్యోతి):** అందెశ్రీ నాకు ఒక ఆత్మ బంధువు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ లో గత పాలకుల అహంకార వైఖరిపై అందెశ్రీ గల మెత్తారన్నారు.నిరాశ, నిస్పృహలకు లోనైనప్పుడు అందెశ్రీ నాకు స్ఫూర్తిగా నిలబడేవారిని గుర్తు చేసుకున్నారు.అందెశ్రీ పాటలు తూటాలై, మరపిరంగులై గడీలను బద్దలు కొడతాయన్నారు ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడటానికి అందెశ్రీ నాకు స్ఫూర్తి అని ముఖ్యమంత్రి అన్నారు. ఇటుకపై ఇటుక పేర్చిన తాపీ మేస్త్రి.. అక్షరాలపై అక్షరాలని పేర్చి ఉద్యమ గీతాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు ఆయన పాట మన గుండెల్లో ఒక చైతన్యాన్ని నింపిందన్నారు,ఆయన రాసిన జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతంగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలుస్తుందని ఆనాడు భావించామన్నారు కానీ గత పదేళ్లలో కుట్రలతో ఆయన పాటను వినిపించ కుండా చేశారు, పెన్నులపై మన్ను కప్పితే గనులై మొలకెత్తుతాయని అన్నట్లుగా ఇప్పుడు తెలంగాణ ప్రతీ బడిలో ప్రతీ గడపలో ఆయన పాట వినిపిస్తుందన్నారు

ఆత్మగౌరవంతో ఆయన ఏనాడు దొరల గడప తొక్క లేదని,తన పాట కోట్లాది తెలంగాణ ప్రజల కోసం తప్ప గడీలలో దొరల కోసం కాదని అందెశ్రీ నిటారుగా నిలబడ్డారు. మనందరం దండు కట్టి విష సర్పాలను తుదముట్టించాలని ఆయన అన్న మాటలు నాకు ఇంకా గుర్తొస్తున్నాయి అన్నారు నా కుటుంబంలో పెద్దన్నగా అందెశ్రీని భావించానన్నారు.

తెలంగాణ బిడ్డల ఉద్యోగాల కోసం ఒక్కనాడైనా ఆలోచించారా, మేం అధికారంలోకి వచ్చాక అడ్డంకులను తొలగించి ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు, ఎల్బీ స్టేడియం సాక్షిగా, శిల్పకళా వేదిక సాక్షిగా తల్లిదండ్రుల ముందు ఆ బిడ్డలకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ఆ తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసామన్నారు.ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు మేం భర్తీ చేసామన్నారు. మాకు అందెశ్రీ, గద్దర్, సోనియా గాంధీ స్ఫూర్తి అన్నారు. నిజాంను దిగంతాలకు తరిమిన చరిత్ర తెలంగాణ గడ్డది అన్నారు తెలంగాణను ఎవరూ చెరబట్టలేరు ఒకవేళ చెరబట్టాలని చూస్తే అందెశ్రీ పాటగా తిరిగి వస్తారని ముఖ్యమంత్రి అన్నారు మా ప్రభుత్వం అందెశ్రీ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు

ప్రజా ప్రభుత్వం ప్రతీ ఉద్యోగ ఖాళీని భర్తీ చేసి నియామక పత్రాలు అందిస్తుందన్నారు

తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మకు

మా ప్రభుత్వంలో మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించామని చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిగా, కోదండరాంను ఎమ్మెల్సీ చేశామన్నారు

9 మంది కవులను సన్మానించి కోటి రూపాయల నగదు బహుమతి ఇచ్చి గౌరవించుకున్నాం అన్నారు.

2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం అని ముఖ్యమంత్రి అన్నారు

# వికారాబాద్‌కు రూ.261 కోట్ల హ్యాం రోడ్లు అభివృద్ధికి శ్రీకారం

తెలంగాణలో రోడ్ల అభివృద్ధి వేగంగా జరుగుతుంది

శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 18 (ప్రజా జ్యోతి):** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి వేగంగా జరుగుతోందని రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గం శివారెడ్డి పేట ఆర్టీఓ కార్యాలయం వద్ద రూ.261 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హ్యాం రోడ్ల పనులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రోడ్లు ఌ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రానికి బీటీ, డబుల్ రోడ్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రోడ్ల అభివృద్ధికి విశేష నిధులు కేటాయించినట్లు చెప్పారు. రూ.261 కోట్లతో హ్యాం విధానంలో చేపట్టనున్న ఈ పనులు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిల్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల, తాండూరు ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, బి. మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహా మెహ్రా, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చన్‌గోముల్ ఎస్సై భరత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలి

వరుస ఫిర్యాదులు, బాధితుల ఆరోపణలు



**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం, చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి వ్యవహారశైలిపై వరుసగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, పేద రైతులు ఫిర్యాదులు చేయడం అత్యంత ఆందోళనకరమని వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ సంఘం, గిరిజన సంఘం, అవాజ్ సంఘాలు శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నాయి. ఒకే అధికారి పేరుపై పలు గ్రామాలకు చెందిన బాధితులు వేర్వేరు సందర్భాల్లో అధికార దుర్వినియోగం, పక్షపాత ధోరణి, బాధితులపైనే కేసులు నమోదు చేయడం, నిందితులకు అనుకూలంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు చేయడం సాధారణ విషయం కాదని అన్నారు. ఈ సందర్భంగా ఎం. వెంకటయ్య -- రాష్ట్ర కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం,రామకృష్ణ -- జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ,బుస్స చంద్రయ్య -- జిల్లా కోశాధికారి, సీఐటీయూ,హెచ్. సతయ్య -- జిల్లా ఉపాధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం. ఎండీ హబీబ్ -- నాయకులు అవాజ్ సంఘం. నర్సిములు -- జిల్లా నాయకులు రైతు సంఘం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన పట్టా భూమి ఆక్రమణపై ఫిర్యాదు చేస్తే, ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాల్సింది పోయి బాధితుడిపైనే ఎఫ్ఐఆర్ నెం.156/2026 నమోదు కావడం ప్రశ్నార్థకమని అన్నారు. అదే విధంగా చన్‌గోముల్ గ్రామానికి చెందిన రాజు కేసులో ప్రధాన నిందితులపై చర్యలు తీసుకోకుండా బాధితుడిపైనే కేసు నమోదు చేశారనే ఆరోపణలు వచ్చాయని తెలిపారు. అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు అంగోతు గణేష్ తన భూమి వివాదానికి సంబంధించిన విషయం గురించి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెదిరింపులకు గురయ్యాడని ఫిర్యాదు చేయగా, కండ్లపల్లి గ్రామానికి చెందిన అయూబ్ ఖాన్ తనపై జరిగిన దాడి కేసులో ప్రధాన నిందితుల పేర్లు తొలగించి కేసు నమోదు చేశారని జిల్లా ఎస్పీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సంఘటనలన్నింటిని పరిశీలిస్తే, చన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో చట్టబద్ధమైన విధి నిర్వహణ జరుగుతోందా లేదా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎస్సై భరత్ రెడ్డి వ్యవహారంపై వచ్చిన ఆరోపణలు కేవలం ఒక వ్యక్తి చేసినవి కాకుండా, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతులు సహా పలువురు బాధితులు వేర్వేరు సందర్భాల్లో చేసినవని తెలిపారు. అందువల్ల జిల్లా ఎస్పీ, డీఐజీ అలాగే రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని అత్యంత గంభీరంగా పరిగణించి, ఎస్సై భరత్ రెడ్డిని వెంటనే విధుల నుండి తప్పించి (సస్పెండ్ చేసి) స్వతంత్ర అధికారితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అదే స్టేషన్‌లో కొనసాగించడం సాక్ష్యాధారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలంటే ఈ ఆరోపణలపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే కఠిన శాఖాపరమైన అలాగే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదులను తిరిగి పరిశీలించి వారికి న్యాయం చేయాలని, లేకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నర్సిములు, రాజు, గణేష్, అయూబ్, శ్రీను, రాములు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.